


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



**విలేకరులు కావలెను**

శ్రీచక్ర




ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509


సంపుటి 10 | సంచిక 82 | కర్నూలు | మంగళవారం 15 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# అంబేడ్కర్ స్ఫూర్తి కోసం పోరాడుదాం

### జయంతి సందర్భంగా బాబు, లోకేశ్ నివాళి

అమరావతి,ఏప్రిల్14(శ్రీచక్ర) : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు.




ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలవడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తుచేసుకున్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టు-కుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు
దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే
అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక
రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం
పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

గుంటూరు,ఏప్రిల్14(శ్రీచక్ర) ): అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉ ంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో



చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

### అమరావతి తదితర పనులపై చర్చించే ఛాన్స్



అమరావతి,ఏప్రిల్14(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రి మండలి మరోసారి సమావేశం కానుంది. మంగళవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో ఏపీ క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో మంత్రులు పలు కీలక అంశాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. రాజధాని అమరావతి సహా ఏపీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఈ జరిగే సమావేశంలో రాజధాని, సీఆర్డీయే, నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.సీఆర్డీయే 46వ అథారిటీలో ఆమోదించిన అంశాలన్నింటికీ ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీయే కమిషనర్ నిధులు సమీకరించుకునే అంశంపై మంత్రులు చర్చించనున్నారు. అనంతరం నిధుల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇవ్వనుంది. అలాగే ఉండవల్లి, పెనుమాక రైతుల జరీబు భూములకు రిటర్నబుల్ ఎ÷-లాట్లు- ఇచ్చే అంశంపై సీఆర్డీయే అథారిటీ- తీసుకున్న నిర్ణయానికి క్యాబినెట్లో అనుమతి లభించనుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల టెండర్లకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన అంశాలకు సైతం క్యాబినెట్‌లో గ్రీన్ సిగ్నల్ పడనుంది. కొత్తగా రూ.30,667 కోట్ల పెట్టుబడులు.. 32,133 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకూ ఆమోదముద్ర వేయనున్నారు మంత్రులు. అలాగే రాజధానిలో ఐటీ- కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు చేసే అంశంపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు.

# రైతులకు బిగ్ అలర్ట్.. ఏపీలో వానలు.. వరుసగా మూడు రోజులు



అమరావతి, ఏప్రిల్ 14(శ్రీచక్ర) : తెలుగు రాష్ట్రాల్లో ( అకాల వర్షాలు రైతులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణంలో మార్పులు వెనువెంటనే చోటు చేసుకుంటున్నాయి. అప్పుడే ఎండగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా పడుతున్నాయి. దీంతో వర్షాలు ఎప్పుడు పడతాయో తెలియక ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. ఇప్పుడు తాజాగా వర్షాలపై అమరావతి వాతావరణ కేంద్రం లేటెస్ట్ అప్డేట్ ఇచ్చేసింది. వచ్చే మూడు రోజుల పాటు ఏపీలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించారు.

# పర్యావరణ విధ్వంలో కాంగ్రెస్ బిజీ

మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు
హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

చండీఘడ్,ఏప్రిల్14((శ్రీచక్ర) అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు.



# గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

### పశువులకు సరైన దాణా పెట్టలేదు
### దాణా పేరుతో 78 లక్షలు నొక్కేశారు
### టిటిడి ఇవో శ్యామల రావు ఆరోపణ

తిరుపతి,ఏప్రిల్14((శ్రీచక్ర) : గత ప్రభుత్వ హయాంలో ... తిరుమల గోశాలలో గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టిటిడి ఈఓ శ్యామలారావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈఓ మాట్లాడుతూ ... గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారునీ, వ్యాధి సోకిన గోవులను...మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్ ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి ... గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండుసార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు



తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని ఈవో శ్యామలరావు అన్నారు.నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు. పురుగులు పట్టేసి వినియోగించుకోలేని నీళ్లు పట్టిస్తారా విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమతించలేదు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా.. గోశాల ఆవరణలో చెల్లాచెదురుగా మెడిసిన్స్ పడేశారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారు.

# ఆస్పత్రి నిర్మాణానికి లోకేశం శంకుస్థాపన

### హామీ నిలబెట్టుకున్నందుకు స్థానికుల హర్షం

మంగళగిరి,ఏప్రిల్14((శ్రీచక్ర) : మంత్రి నారా లోకేశ్ మరో హామీని నిలబెట్టుకొన్నారు. పాదయాత్రలో చెప్పినట్లుగా మంగళగిరి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రికి ఆయన ఆదివారం శంకుస్థాపన చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఒక్కో హామీని నెరవేరుస్తున్నారని మంత్రిని అభినందించారు. చినకాకానిలో ఆయన ఆసుపత్రికి భూమి పూజ చేశారు. ఏడున్నర ఎకరాల్లో ఈ ఆసుపత్రిని నిర్మించ నున్నారు. అందుకోసం రూ. 52 కోట్లు ఖర్చు చేయనున్నారు. దేశంలోనే అత్యున్న స్థాయిలో ఈ ఆసుపత్రి ఉండాని లోకేశ్ ఆకాంక్షించారు. ఏడాదిలోపు ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రికి ధీటు-గా ఈ 100 పడకల ఆసుపత్రి ఉంటుందన్నారు.



# సంపాదకీయం

## అంబేద్కర్ ఆశయాలకు తూట్లు !

అంబేద్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేద్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేద్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేద్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేద్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమనాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేద్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేద్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్దరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేద్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్దరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబంధు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్దరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్ధించాడు. ఆనాడే అంబేద్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేద్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేద్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం. కులరహిత సమాజం సాధించగలం.

# కర్నూలు సర్వజన ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం తో పాటు, సౌకర్యాలు కూడా కల్పించాలి

### ఆస్పత్రి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్






కర్నూలు, ఏప్రిల్ 14: కర్నూలు సర్వజన ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం తో పాటు, సౌకర్యాలు కూడా కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశంలో మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎంపి బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఇతర కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు..ఆస్పత్రిలో రోగుల కందించే అన్ని సేవలు ఆన్లైన్ అయ్యే విధంగా కంప్యూటరైజ్డ్ చేయాలని మంత్రి ఆదేశించారు.. ఇండెంట్స్ ఇంకా మాన్యువల్ గా ఉంటున్నాయని, ఏదీ ఆఫ్ లైన్ లో ఉండకూడదని, ప్రతి ఒక్క సేవ ఆన్లైన్ చేయాలని మంత్రి వైద్యాధికారులను ఆదేశించారు..ఆస్పత్రిలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి జీజూఎబతిటఇ అధికారులను ఆదేశించారు. అత్యవసర విభాగాలకు సంబంధించిన నిర్వహణ పనులన్నీ కాంప్రహెన్సివ్ మెయింటినెన్స్ కాంట్రాక్ట్ (అఓఅ) కింద ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లిఫ్టులు, జనరేటర్లు తదితర పనులన్నీ సీఎంసి కిందకు తీసుకోవాలని మంత్రి సూచించారు..ఏ పరికరాలైనా (అఓఅ) కింద ఉండే విధంగా కొటేషన్ లు తీసుకోవాలని, తద్వారా నిర్వహణ బాగుంటుందని మంత్రి సూచించారు..ఆస్పత్రిలో 24 గంటలు పవర్ ఉండేలా, కరెంట్ పోయిన వెంటనే కరెంట్ వచ్చే విధంగా ఆటోమేటిక్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు..ఆస్పత్రిలో సూచిక బోర్డులను తెలుగు, ఇంగ్లీష్ రెండింటిలో ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.. హాస్పిటల్లో ఒక బ్లాక్ నుంచి ఇంకో బ్లాక్ వెళ్లేటప్పుడు, అస్తవ్యస్తంగా లేకుండా, ఒక క్రమ పద్ధతిలో ఉండే విధంగా డిమార్కేషన్ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు..ఆస్పత్రి లో పందుల బెడద పై చర్యలు తీసుకోవాలని, ఇంతకుముందే పోలీస్ అధికారులను ఆదేశించామని, సంబంధించిన వారిని పిలిపించి మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీస్ అధికారిని ఆదేశించారు..ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు హాస్పిటాలిటీ కూడా బాగుండాలని, రోగులను రిసీవ్ చేసుకోవడం, వారిని గైడ్ చేయడం వంటి సేవలను అందించేందుకు ఇందుకోసం మెడికల్ స్టూడెంట్స్ సహకారం తీసుకోవాలని మంత్రి సూచించారు.. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తరచూ ఆసుపత్రిని సందర్శించి, రోగుల వైద్య సౌకర్యాలు, వసతుల కల్పన పై దృష్టి పెట్టి, వైద్యాధికారులకు తగిన సూచనలు చేయాలని మంత్రి సూచించారు..హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ నర్సింగ్ స్టాఫ్, పారా మెడికల్ సిబ్బంది, ఇతర వైద్యుల పోస్టులను వేగవంతంగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు. సెప్టెంబర్ లోపు ఆసుపత్రిలో వైద్య సేవలన్నీ ఆన్లైన్ కావాలన్నారు.. సిటీ స్కాన్, ఎమ్మారై స్కాన్ నిర్వహణ కు సంబంధించి ఔట్ సోర్సింగ్ లో పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఆస్పత్రికి సంబంధించిన సివిల్, ఎలక్ట్రికల్ పనులను వేగవంతం చేయాలని ఏపీ ఎంఎస్ఐడిసి అధికారులను ఆదేశించారు. విద్యుత్ నిర్వహణ పనులను నిర్వహించేందుకు ప్రతి రెండు బ్లాక్ లకు ఒక ఎలక్ట్రీషియన్ ను నియమించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆక్సిజన్ పైప్ లైన్ పాడు కాకుండా ప్రొటెక్షన్ కవర్ ను ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..వంద ఎకరాల్లో ఆస్పత్రి ఉన్నా పార్కింగ్ ఏర్పాటు చేసుకోలేకపోతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.. 5,6 తరగతులుగా విభజించి పార్కింగ్ ను క్రమబద్ధీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆసుపత్రిలో సరైన పార్కింగ్ ఏర్పాటు చేయడం వల్ల, ఆసుపత్రి బయట ట్రాఫిక్ తగ్గిపోయే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు..అలాగే ఆస్పత్రి కి మరో గేటు ఏర్పాటు ఏర్పాటు విషయంపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. ఆసుపత్రి సూపరిండెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులు కమిటీ గా ఏర్పడి ఆస్పత్రి గేటు ఏర్పాటు, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. స్ట్రెచర్ బాయ్స్, ఆస్పత్రిలో మ్యాన్ పవర్ నియామకానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆఓఇ ని కోరారు.. ఆసుపత్రిలో విశ్రాం సదన్ ఏర్పాటుకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ముందుకు వచ్చిందని, సి ఎస్ ఆర్ నిధులతో దీనిని ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఆసుపత్రికి అంబులెన్స్ ఇస్తానని, ఈ ఐదు సంవత్సరాలు ఆసుపత్రి అభివృద్ధి కి వీలైనంత సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఆసుపత్రిలో పాముకాటు, కుక్క కాటుకు మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో మందులు ఇచ్చే ఫార్మసిస్టుల సంఖ్యను పెంచి, అక్కడ ఎక్కువమంది క్యూలో ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు ఎక్కువగా ఫోరెన్సిక్ డిపార్ట్మెంట్ కి వెళ్లే అవసరం ఉంటుందని, అక్కడకు వెళ్లినప్పుడు తాము గమనించింది ఏమంటే, అసలే ఆత్మీయులు చనిపోయి బాధతో ఉంటారని, కూర్చోవడానికి కూడా సౌకర్యాలు లేని పరిస్థితి ఉందని ఎంపీ తెలిపారు.., అక్కడ షెడ్స్,బెంచ్ లు ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు..ఆసుపత్రిలో కేవలం ఒక క్యాంటీన్ ఉందని, మరి కొన్ని క్యాంటీన్లు ఏర్పాటు చేసి, పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 100 ఎకరాల ఆసుపత్రి పరిసరాలను చెట్లను బాగా పెంచి వాతావరణం ఆకుపచ్చగా మరియు పరిశుభ్రంగా ఉండే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు, సదుపాయాలు గురించి ఢిల్లీలో మాట్లాడవలసిన విషయాలు ఉంటే తెలియచేస్తే అక్కడ మంత్రులు, అధికారులతో మాట్లాడి, తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటారని ఎంపీ పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ , వైకాపా పార్టీ నాయకులు






మంత్రాలయం , ఏప్రిల్ 14, (శ్రీచక్ర) :అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ,ఐక్య వాల్మీకి పోరాట రాష్ట్ర అధ్యక్షులు జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న, వైకాపా మండల అధ్యక్షులు భీమిరెడ్డి , టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా వేరు వేరుగా వారు పాల్గొన్నారు. మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వారు వేరు వేరుగా పూల మాలలు వేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని, అంటరానితనం కుల వివక్షత పై పెరిగిన పోరాటం యోధుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొనియాడారు . అనంతరం జై భీమ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న నాయకులకు శాలువా కప్పి , పూలమాలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమయ్య , ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ , టీడీపీ మంత్రాలయం టౌన్ అధ్యక్షులు వరదరాజులు , బిసిసెల్ జనరల్ సెక్రటరీ వట్టెప్ప నరసింహులు , మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి , కోసిగి టీడీపీ నాయకులు పల్లెపాడు రామిరెడ్డి , ముత్తురెడ్డి , వెంకటపతి రాజ్ ,టిప్పు సుల్తాన్ , సురేష్ నాయుడు , జై భీమ ఎమ్మార్పీఎస్ నాయకులు రత్నం , యోహాన్ , తదితరులు ఉన్నారు.

# పన్నుదారులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను చెల్లింపులపై వర్తింపజేస్తున్న రాయితీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను బకాయిదారుల వడ్డీపై 50% రాయితీ, 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను ముందస్తు చెల్లింపులపై 5% పన్ను రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందని, వీటికి గడువు ఏప్రిల్ 30 వరకు మాత్రమేనని వెల్లడించారు. పన్నులను నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రంతో పాటు, ప్రత్యేక కౌంటర్లలో సైతం చెల్లించవచ్చన్నారు. అలాగే పురమిత్ర యాప్, మీసేవ, ఆన్లైన్ కేంద్రంలో సైతం చెల్లించవచ్చన్నారు. పన్నుదారులు సత్వరమే పన్నులు చెల్లించి రాయితీలను పొందాలని, నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ క్రిస్టోఫర్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడినా కార్యకర్తలను గుర్తించి మండల కమిటీలో చేర్చే బాధ్యత మండల నాయకులదే :ఇంచార్జ్ ఎన్ రాఘువేంద్ర రెడ్డి





మంత్రాలయం, ఏప్రిల్ 14(శ్రీచక్ర) : కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారిని కమిటీ లో చేర్చే బాధ్యత మండలం నాయకులదే నని టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, ఎన్నికల అబ్జర్వర్ మురళి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాధవరం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలే మన లక్ష్యం అని మినీ మహానాడు జరిగే లోపు మండల కమిటీలను పూర్తి చేయండి అని నిర్దేశించారు. ప్రతి బూత్, యూనిట్,క్లస్టర్ ఇంచార్జ్ కమిటీలను బలంగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఎంతైనా మండల నాయకులు పైన ఉందని,అలాగే పార్టీ కోసం పనిచేసిన ప్రతి గ్రామ కమిటీలో ఉన్న వాళ్ళని మండల కమిటీకి, మండల కమిటీ లో ఉన్న వాళ్ళని నియోజకవర్గ కమిటీకి, నియోజకవర్గ కమిటీ లో ఉన్న వాళ్ళని జిల్లా స్థాయి కమిటీకి పంపించే బాధ్యత నేనే తీసుకుంటానని ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు చూడి ఉలిగయ్య ,ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి ,ఎల్లెల్సీ చైర్మన్ టిప్పు సుల్తాన్ ,బసలదొడ్డి ఈరన్న ,వక్రని వెంకటేష్, జ్ఞానేష్ , నాడిగినేని తాయన్న, చింతలగేని నర్సిరెడ్డి ,అరివిలి వీరేష్,చూడి సురేష్ నాయుడు ,తోవి రామకృష్ణ,అడివప్ప గౌడ్ , వెంకటపతి రాజు , అయ్యన్న,హనుమంతు రెడ్డి, నల్లమల విజయ్, యేసేబు,వరదరాజు ,అశోక్ రెడ్డి,గోపాల్ రెడ్డి, రాజానందన్,మాలపల్లి లక్ష్మన్న, టీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మంత్రాలయం, ఏప్రిల్ 14,(శ్రీచక్ర ) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ 134వ,జయంతి సందర్భంగా మంత్రాలయంలోని ఎంపిడిఓ కార్యాలయంలో డిటిఓ భాస్కర్ , ఎంపిడివో రాధ , డిఎల్పిఓ నూరుజాహన్ , ఈఆర్డీఓ ప్రభావతి , సిబ్బందితో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నిళు లర్పించారు. అలాగే బస్టాండు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంత్రాలయం అంబేద్కర్ దళిత యువజన సంఘం నాయకులు ఏబు , కయ్యున్ , పేతురు , ప్రభుదాస , ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేపాల్ , జిల్లా ఎరుకల హక్కుల పరిరక్షణ సమితి సంఘం జిల్లా అధ్యక్షులు ఎరుకల వీరేష్ ,అలాగే బహుజన సమాజ్ పార్టీ ల ఆధ్వర్యంలో, వేరు వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు ప్రత్యేక వాహనంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి చిన్నారులు కోలాటాలు , యువకులు నృత్యాలు మధ్య పుర వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

శ్రీచక్ర
మంగళవారం 15 ఏప్రిల్ 2025

## అంబేడ్కర్ రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు



కర్నూలు, ఏప్రిల్ 14(శ్రీచక్ర): డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచి మనకు దిక్సూచిగా ఉంటూ నేటికీ మనలను ముందుకు నడిపిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో అంబేడ్కర్ 134వ జయంతి పురస్కరించుకుని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా, భారత దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని, విశ్వ వ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం అంబేడ్కర్ అన్నారు. అంబేడ్కర్ రాజ్యాంగం రచించడం ద్వారా భారతదేశానికి దశ, దిశ చూపించారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని అంబేడ్కర్ జయంతిని దేశమంతటా పండగ వాతావరణంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భారతదేశ ప్రజల్లో సమానత్వం కోసం అహర్నిశలు తపించిన కృషీవలుడని కమిషనర్ చెప్పారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, సిబ్బంది శేషాద్రి, మోహన్, తిప్పన్న, నూర్ అహ్మద్, దామోదర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే బడుగు బలహీన వర్గాలు దళితులు రాజ్యాంగ ఫలాలను పొందుతున్నారు

### మహిళలకు చీరలు పంపిణీ చేసిన సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ



కర్నూలు ఏప్రిల్ 14 (శ్రీచక్ర): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశంలో బడుగు బలహీన వర్గాలు దళితులు అనేక ప్రయోజనాలు పొందుతున్నారని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు .కర్నూల్ నగరంలోని గాయత్రీ ఎస్టేట్లో ఉన్న గురుదత్త పాలీ క్లినిక్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన నిరుపేద అనిత మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహనీయుడిని స్మరించుకోవడం తన పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నారని చెప్పారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని ప్రతికూల పరిస్థితులను సైతం గుండె ధైర్యంతో ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నారని వివరించారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రోజుకు 18 గంటలు చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్నారని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్షత పై అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు .అలాగే సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ఆయన స్పందించారని వివరించారు. బడుగు బలహీన వర్గాలతో పాటు దళితుల హక్కుల కోసం ఆయన రాజీలేని పోరాటాలు చేశారని వివరించారు. బడుగు బలహీన వర్గాలతో పాటు దళితులు ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే అది కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రూప్ అందించిన రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు మాత్రమేనని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లోని న్యూయార్క్ లోని కొలంబియా యూనివర్సిటీతో పాటు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో ఉన్నత విద్యను అభ్యసించారని తెలిపారు .ఒకపక్క న్యాయవాదిగా విధులు నిర్వహిస్తూనే మరోపక్క రాజకీయ ఉద్యమాల్లో, దళితులకు జరుగుతున్న అన్యాయాలపై ఆయన స్పందించిన తీరు అభినందనీయమని చెప్పారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మేధాశక్తిని గమనించిన ప్రభుత్వ పెద్దలు భారత రాజ్యాంగాన్ని రూపొందించే బృందానికి ఆయనకు నాయకత్వ బాధ్యతలు అప్పగించారని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించిన రాజ్యాంగం ఇప్పటికి ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయమని ఆయన వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లే దేశం అన్ని రంగాల్లో పటిష్టంగా ఉందని వివరించారు. నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వివరించారు.

## కుమారుడి పేరుపై అన్నా కొణిదెల భారీ విరాళం

తిరుమల, ఏప్రిల్ 14: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమలలో భారీ విరాళాన్ని అందజేశారు. నిత్యాన్నదానికి తిరుమల అధికారులకు రూ.17 లక్షల విరాళం అందజేశారు అన్నా కొణిదెల. ఈరోజు (సోమవారం) అన్నదానంలో మధ్యాహ్నం భోజనానికి అయ్యే రూ.17 లక్షల రూపాయలను తన కుమారుడు మార్క్ శంకర్ పేరిట పవన్ సతీమణి విరాళంగా టీటీడీ అధికారులకు ఇచ్చారు. అలాగే తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో అన్నా లెజినోవా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి
### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్





కర్నూలు ఏప్రిల్ 14 (శ్రీచక్ర): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నతుడు అని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని స్థానిక పాత బస్టాండ్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించడం లో ముఖ్యపాత్ర వహించాడన్నారు. అందుకొరకే జన్మించి వంద సంవత్సరాలు పూర్తి అయిన బిఆర్ అంబేద్కర్ గారిని ఇప్పుడు కూడా మనం స్మరించుకుంటు ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం లో రాజ్యాంగం లోని విధివిధానాలను సక్రమంగా అమలు పరుస్తోందని మంత్రి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి అని మంత్రి అన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏఆశయాలతో అయితే రాజ్యాంగ పీఠికను వ్రాశారో అందులో భాగంగా మాలాంటి సామాన్యులు కూడా బడుగు బలహీన వర్గాల కు చెందిన వారం రాజకీయపరంగా చైతన్యవంతులమై చట్ట సభల్లో అడుగుపెట్టి ప్రజల గొంతును అక్కడ వినిపించే అవకాశం కలిగిందన్నారు. ఇదంతా కేవలం బిఆర్ అంబేద్కర్ గారు ఏ ఆశయముతో అయితే రాశారో అందులో భాగమేనని సగర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. మా వెనుక ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని గౌరవించుకుంటు, ఆహక్కులను పొందుతూ సమ సమాజ స్థాపన లక్ష్యంగానే ముందుకు సాగాలన్నారు, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఈ సంవత్సరం రాజ్యాంగ ఉత్సవాలను కూడా పాటించాలని పార్లమెంటులో చెప్పారని అంటే ఇది రాజ్యాంగం యొక్క గొప్పతనం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించు కుంటు రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల వారు కూడ రాజ్యాంగ ఫలాలను ఆస్వాదిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని ఎంపీ అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సమ సమాజంలో అందరికీ సమాన హక్కులు కావాలని, అంటరానితనాన్ని రూపుమాపాలని, పోరాడిన వ్యక్తి అని అందుకొరకే ఈరోజు సమాజం లో ఈ విధంగా ఉంటున్నామని అన్నారు, నిరుపేద కుటుంబంలో ఉండిన విద్యను అభ్యసించి ఒక రాజకీయ నాయకుడిగా, ఆర్థికవేత్తగా, ఎదిగాడని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,వివిధ కులాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులకు సూచించారు..సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురించి విద్యార్థులకు వివరించారు.. ఈరోజు భారతదేశమంతా అలాగే ప్రపంచవ్యాప్తంగా కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. 1891లో అంటే దాదాపు 133 ఏళ్ల కిందట ఏప్రిల్ 14 వ తేదీన సుబేదార్ రాంజీ సక్పాల్ మరియు బీమ్ భాయ్ దంపతులకు 14వ సంతానంగా జన్మించడం జరిగిందన్నారు...ఆ కాలంలో అస్పృశ్యత, అంటరానితనం ఎక్కువగా ఉండేదన్నారు. అంబేద్కర్ స్కూల్ లో చదివే రోజుల్లోనే సామాజిక వివక్ష ను ఎదుర్కొన్నారన్నారు..అంబేద్కర్ జీవితంలో చిన్నతనంలో ఉన్న కష్టాలు అధిగమిస్తూ, విద్యను అభ్యసించే సమయంలో ఎదుర్కొన్న పరిస్థితుల వల్ల ప్రశ్నించే దృక్పథాన్ని అలవాటు చేసుకున్నారన్నారు...ఆయన బరోడా మహారాజు ఉపకార వేతనంతో డిగ్రీను పూర్తి చేశారన్నారు... ఆయనకు ఆ సంస్థానంలో అక్కడే జాబ్ వచ్చిందని, కానీ ఆ జాబ్ ను వదిలేసి ఇంకా బాగా చదవాలని, మహారాజు సహకారంతోనే ఆయన పై చదువులకు వెళ్లడం జరిగిందన్నారు. లా, పీహెచ్డీ కంప్లీట్ చేశారన్నారు. 1915-16 లో అంటరానితనం ఉన్న పరిస్థితుల్లో లండన్ కొలంబియా విశ్వవిద్యాలయంకు వెళ్లి విదేశాల్లో చదివి మరల తిరిగి వచ్చి సమాజంలో ఉన్న అస్పృశ్యత, అంటరానితనం లను రూపుమాపాలని, అందరూ సమానంగా ఉండాలి అనే నినాదంతో పోరాటం మొదలుపెట్టారన్నారు. చదువు, న్యాయవాద వృత్తి,రాజకీయాలు ఈ మూడింటి లోనూ ఆయన అగ్రగామిగా ఉన్నారన్నారు. భారతదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి గా పని చేయడం జరిగిందన్నారు.. ప్రతి మతానికి ఒక పవిత్ర గ్రంథం ఉంటుందనీ, భారతీయులందరికీ కూడా పవిత్రమైన గ్రంథం ఏంటంటే అది భారత రాజ్యాంగం అన్నారు.. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ గ కష్టపడి మనందరికీ అందించడం జరిగిందన్నారు... ఇన్ని సంవత్సరాలు తర్వాత కూడా రాజ్యాంగంపై దేశమంతా కట్టుబడి ఉందంటే ఆయన ఎంత విజనరీ గా రాశారో అర్థమవుతుందన్నారు.. ఈరోజు అనుభవిస్తున్న సమాన అవకాశాలు ఆయన రాజ్యాంగంలో పొందుపరచడం వల్లే సాధ్యమయ్యాయన్నారు.. విద్యార్థి దశ నుంచి చివరి దశ వరకు ప్రతి మనిషికి ఒక ఆదర్శంగా ఆయన జీవితం ఉంటుందన్నారు. అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని తాను కూడా ఇక్కడ కాల్వబుగ్గ స్కూల్ లో చదువుకొని ఈ స్థాయికి వచ్చానన్నారు.. అంబేద్కర్ ను ఆదర్శంగా పెట్టుకుని మీరందరూ కూడా ఉన్నత స్థాయికి వెళ్ళాలనీ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... ఆయన స్ఫూర్తితో ఆయన ఆశయాలకు పునరంకితం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమతులకు 7 కోట్ల రూపాయలను, అదే విధంగా బీసీ సంక్షేమ వసతి గృహాల మరమతులకు కోటిన్నర రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు..ఈ ఈ నెల చివరి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ అంటేనే మనకు గుర్తుకు వచ్చేది మన భారత రాజ్యాంగం అన్నారు.. ఈ రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులలో రచించడం జరిగిందన్నారు. భారతదేశంలో ఉన్న ఎన్నో సమస్యల పైన పోరాడిన మహనీయుడు, బాల్య వివాహాలను నియంత్రించడానికి పోరాడిన గొప్ప నాయకుడని తెలిపారు.. అంబేద్కర్ సామాజిక ప్రజాస్వామ్య తత్వవేత్త, న్యాయ స్వేచ్ఛ, సమానత్వం, సమాజంలో అన్ని రంగాల్లో అందరికీ అందించాలని తపించిన గొప్ప మానవ మూర్తి అని ఆయన కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్ బహుమతి ప్రదానం చేశారు... అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వంట సామాగ్రిని కలెక్టర్ గారు సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహానికి అందజేశారు. తొలుత హాస్టల్ విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హాస్టల్లోని పూర్వపు విద్యార్థులు వారి యొక్క అనుభవాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఇద్దరు పూర్వపు విద్యార్థులను కలెక్టర్ సన్మానించారు. అదే విధంగా పూర్వ విద్యార్థి అయిన అనంతపురం రూరల్ సీఐ గారిని కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రంగ లక్ష్మి దేవి, వెల్దుర్తి జడ్పిటిసి సుంకన్న, వివిధ కుల సంఘాల నాయకులు,హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్రామాయణము ధార్మిక జీవన మార్గదర్శిని:శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామిజీ


### Xశ్రీమద్రామాయణ ప్రవచన యజ్ఞాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్






కర్నూలు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): యుగయుగాలుగా తరతరాలుగా మానవులందరికీ ఆదర్శవంతమైన జీవన మార్గాన్ని ప్రబోధించే అద్భుత కావ్యం శ్రీమద్రామాయణమని, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామిజీ అన్నారు. కర్నూలు శివారులోని గోదాగోకులం నందు నిర్వహించ బడుతున్న శ్రీమద్రామాయణ మహాయజ్ఞంలో భాగంగా శ్రీమద్రామాయణంలోని విభిన్న అంశములపైన ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామిజీ రామాయణ ప్రవచన మహాయజ్ఞాన్ని ప్రారంభించి, రామాయణ వైశిష్ట్యాన్ని, రామాయణం ద్వారా మనం అభివృద్ధి పరచుకోవలసిన మానవీయ విలువలను తన అనుగ్రహ భాషణం ద్వారా ప్రబోధించారు. మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతు దేశ కాల ప్రాంతాలకు అతీతంగా సర్వ మానవాళికి ఆదర్శవంతమైన ధర్మ మార్గ ప్రవర్తకునిగా శోభిల్లిన శ్రీరామచంద్రుని జీవితం వర్తమాన సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నదని, ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోదాగోకులం నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీమద్రామాయణము శ్రీరామ మాతృమూర్తులు అనే అంశంపై డాక్టర్ మధుసూధనాచార్యులు ప్రసంగించారు. శ్రీరామచంద్రమూర్తిని లోకానికి అందించిన కౌసల్య, శ్రీరామ సేవలో తరించిన లక్ష్మణమూర్తిని అందించిన సుమిత్ర, వనవాసానికి వెళ్లమని నిర్దేశించి శ్రీరామ వైభవాన్ని లోకానికి చాటి చెప్పిన కైకేయి అనే ముగ్గురు మాతృమూర్తుల వైభవాన్ని వివరించారు. తదనంతరం శ్రీమద్రామాయణము మిత్ర ధర్మము అనే అంశంపై బి. సర్వజ్ఞ మూర్తి ప్రవచించారు. అన్ని ధర్మాల కన్నా స్నేహ ధర్మం చాలా గొప్పదని అలాంటి స్నేహం యొక్క విలువను చాటిచెప్పిన రామాయణం ఎంతో గొప్ప గ్రంథం అని వివరిస్తూ రామాయణంలోని దశరథుడు- రోమపాదుడు, దశరథుడు- జటాయువు, శ్రీరాముడు- గుహుడు, శ్రీరాముడు- సుగ్రీవుడు, శ్రీరాముడు- విభీషణుడు ఇలా విభిన్న వ్యక్తుల మధ్య ఉన్న స్నేహ ధర్మాన్ని వివరిస్తూ వారి స్నేహం సర్వకాలాలకు ఆదర్శనీయమని ఉద్ఘాటించారు. రామాయణ ప్రవచన యజ్ఞసంధానకర్తగా, సమన్వయకర్తగా డాక్టర్ తొగట సురేశ్ బాబు వ్యవహరించారు. వారు రామాయణ వైశిష్ట్యాన్ని రామనామ స్మరణ ప్రభావాన్ని వివరిస్తూ రామాయణం సర్వదా శ్రేయోదాయక మార్గ నిర్దేశకమని వ్యాఖ్యానించారు. సాయంత్రం మాదినేని మధుసూధన్ శ్రీమద్రామాయణం- గురు ధర్మం అనే అంశంపై, హరిబెల్ సీతామహాలక్ష్మి శ్రీమద్రామాయణం - కార్యసాధకుడి లక్షణం అనే అంశంపై, డాక్టర్ కర్ణాటి చంద్రమౌళిని శ్రీమద్రామాయణం - మానవీయ విలువలు అనేఅంశంపై ప్రవచించారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్-జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య



మంత్రాలయం, ఏప్రిల్ 14(శ్రీచక్ర) : ప్రపంచ మేధావి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని జై భీమ్ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిక్కం జానయ్య, ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి ఆల్ ఫ్రెడ్ రాజు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు పురస్కరించుకుని జైభీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కేవలం దళితులకు మాత్రమే కాదు యావత్ ప్రపంచానికే ఆయన మార్గదర్శి అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇతర వర్గాల వారు ఈ రోజు స్వేచ్ఛగా ఉన్నామంటే అది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కారణం అని అన్నారు. ప్రతి ఒక్కరూ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న, ఏసేపు ,రత్నం, అనిల్, మారెప్ప, యోహాను,గోపినాథ్, దేవదాసు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సమ సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్.కార్మిక శాఖ మంత్రి సుభాష్

రామచంద్రపురం, ఏప్రిల్ 14(శ్రీచక్ర)కులతత్వం, అంటరానితనాన్ని పారద్రోలి సమానత్వం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రామచంద్రపురం పట్టణ పరిధిలోని ఎస్బిఐ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారతదేశంలో కులతత్వాన్ని అంటరానితనాన్ని ప్రారద్రోలడానికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిది అన్నారు. గతంలో దళితులు బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకుండా మెడలో డబ్బాలు కట్టే వారిని ,దళితులు వేసిన అడుగులలో ఉన్నత వర్గాలు నడవకూడదు అనే భావనతో వారి వెనక తాటాకులు కట్టే వారిని,అటువంటి దుర్భర పరిస్థితుల నుంచి ప్రజలందరూ సమానమే అన్న భావన ప్రజలలో తీసుకురావడానికి అంబేద్కర్ మహనీయుడే కారణమన్నారు. ధనికులు, విద్యావంతులే కాకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన రాజ్యాంగంలో పొందుపరిచారని ఈసంధర్భంగా గుర్తు చేశారు. ఈరోజున ఆయన కల్పించిన ఓటు హక్కు దళితవాడలలో అభివృద్ధికి కారణమైందన్నారు. బడుగు బలహీన వర్గాలకు




రాజకీయంగా ఉన్నత పదవులు, ఉన్నత ఉద్యోగాల్లో ఉండడానికి కారణం ఆయన ప్రసాదించిన రిజర్వేషన్లే అన్నారు. హిందూ కోడ్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆస్తులలో స్త్రీలకు సమాన హక్కులు కల్పించాలని పోరాడాలని గుర్తు చేశారు. భౌతికంగా అంబేద్కర్ ప్రజల మధ్య లేకపోయినప్పటికీ ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా మన మధ్యలోనే ఎల్లప్పటికీ ఉంటారన్నారు. అంటరానితనం మీద పోరాడిన అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్, పూలే వంటి మహనీయులు పుట్టిన ఏప్రిల్ మాసం ఎంతో ప్రాముఖ్యమైనదని మంత్రి తెలిపారు. అనంతరం ఆయన రామచంద్రపురం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ టాపర్ కి మంత్రి సుభాష్ ప్రోత్సాహం .అభినందనలు , ఆశీస్సులు.



రామచంద్రపురం, ఏప్రిల్ 14( శ్రీచక్ర) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల అన్నిట్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచిన చల్లా వెంకటేష్ కు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి 1000 మార్కులకు 982 మార్కులు సంపాదించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దీంతో కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందిన చల్లా వెంకటేష్ కు రూ.10 వేలు ఆర్థిక సహాయంతో పాటు, ఖరీదైన వాచ్ బహుమతిగా అందజేసి ప్రోత్సహించారు. ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మంచి సౌకర్యాలు కూటమి ప్రభుత్వం సమకూర్చిందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆశీస్సులు అందజేశారు. ప్రతిభవంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంలో మంత్రి సుభాష్ తీసుకుంటున్న చొరవను కూటమి నాయకులు, ప్రజలు ఈసందర్భంగా కొనిఆడుతున్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

భీమవరం ఏప్రిల్ 14( శ్రీచక్ర )సోమవారం జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల్లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి పూలమాలలు వేసి, జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థిక, రాజకీయ, సామాజికవేత్తగా అనేక కోణాలలో భారతదేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. చిన్ననాటి నుండి అంటరానితనానికి వ్యతిరేకం, దళితులను దూరం పెట్టే ఆలోచనలకు వ్యతిరేకంగా వారిని చైతన్యపరిచి దళితులకు పెద్ద ఎత్తున స్థానం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా మనం ఎవరం ఆలోచన చేయకూడదు, వారు బుద్ధిజంను కూడా స్వీకరించడం జరిగిందన్నారు. రాజ్యాంగం రచించిన సందర్భంలో కూడా దేశంలో ఉన్నటువంటి అన్ని తెగలు, జాతులు, కులాలు, మతాలకు అందరికీ సామాజిక సమతుల్యత ఉండాలని ఆలోచనతో, దళితులను సర్వసత్తాక భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యులను చేయాలనే ఆలోచన చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. దళితుల హక్కుల కోసమే కాకుండా, మహిళలు, కార్మికల హక్కుల కోసం పోరాడిన మహనీయులను పెద్ద ఎత్తున గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా అల్పాదాయ వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పెద్ద ఎత్తున గౌరవించుకునేందుకు పుట్టిన, పెరిగిన, చదువుకున్న, చనిపోయిన ప్రాంతాలను అన్నింటిని కలుపుతూ ఒక హబ్ గా ఏర్పాటు చేయాలని ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. దీని కారణంగా భారత దేశ ప్రజలే కాకుండా, ప్రపంచమంతా వారు ప్రజల కోసం చేసిన సేవలకు గుర్తింపు లభిస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా గౌరవించదగిన గొప్ప వ్యక్తిని అని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితంలో ఎన్నో కష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొని ఒక మహోన్నత దివ్య శక్తిగా మన మధ్యకు వచ్చి భారతీయులను కొనియాడారు. మహిళల హక్కుల కోసం కృషి చేసి, వారు విద్య ద్వారా ఎదగాలని కోరుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. ఏ జాతి మహిళలు అయినా విద్య పరంగా, ఆర్థికంగా ఎదుగుతారో ఆ జాతులు ఉన్నతంగా ఎదుగుతాయని గుర్తించి అమలుపరచిన మహోన్నత వ్యక్తిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుర్తుండిపోతారన్నారు. ఒక దివ్య శక్తిని భారతదేశమంతటా స్ఫూర్తిని నింపారని ఆయా వర్గాలు చదువుకుని ముందుకు నడవాలని పిలుపునిచ్చారన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరిగిందని,






అదే స్థాయిలో చేరికలు కూడా ఉంటే లక్ష్యాన్ని సాధించినవారం అవుతాం అన్నారు. విద్య ఒకటే అన్నిటికీ మార్గం అని, రిజర్వేషన్లు కల్పించినా చదువుకోని వారు ఉండకూడదని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ లా ఉద్యమించి చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీ ప్రతి అడుగులోనూ మేము భాగస్వామ్యం అవుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ అంబేద్కర్ స్ఫూర్తితో పయనించాలని ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు కల్పించాలని ధ్యేయంతో రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు వారి బాటలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్, డివిఎంసి సభ్యులు చీకటమిల్లి మంగరాజు, పొన్నమండ బాలకృష్ణ, జిల్లెళ్ళ సత్య సుధామ, న్యాయవాది చాకూరి జయరాజు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కొరకు పాటుపడిన గొప్ప వ్యక్తి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వివక్షతకు గురై భారత రాజ్యాంగాన్ని నిర్మించి అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించడంలో ఆయా వర్గాల ప్రజలందరం వారికి రుణపడి ఉన్నామన్నారు. దళితుల స్మశాన వాటికల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అలాగే కొన్ని ప్రాంతాల్లో స్మశానవాటికలు ఆక్రమణకు గురయ్యాయని కార్యక్రమంలో ప్రస్తావించారు. అంబేద్కర్ త్యాగం మరువలేదని, వారి ఆశయ సాధనకు పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వారు కల్పించిన ఆకాశంలో భాగంగానే నేడు చాలామంది విద్యార్థులు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుకోగలుగుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళల విద్యకు పాటుపడిన గొప్ప వ్యక్తి అన్నారు. అంబేద్కర్ ను అన్ని వర్గాలకు చెందినవారుగా గుర్తించాలని, వారి ఆశయాలను నెరవేర్చినప్పుడే అదే వారికి మనం ఇచ్చే గొప్ప నివాళి అన్నారు. చివరిగా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో ఉంటూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటోలను అందజేసి, అభినందించారు.హై స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవో కె.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.వి.ఎస్.బి రామాంజనేయ రాజు, జిల్లా ఎస్టి వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.వరప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.ముంగపతి రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్.సువర్ణరాజు, జిల్లా అధ్యక్షుడు ఇంటి సుందర్ కుమార్, రాష్ట్ర రెల్లి సంఘం ఉపాధ్యక్షులు బోచ్చ ధర్మారావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మీడియా విభాగం ఎన్.రాజేష్, మాన్యువల్ స్కావెంజర్స్ సభ్యులు సాయి దుర్గ, సంఘాల నాయకులు జి.సూర్య వరప్రసాదరావు, ఎన్.సాల్మాన్ రాజు, తెన్నేటి జగ్జీవన్, ఏఎస్ డబ్ల్యూ ఓ సిహెచ్.భానుమతి, సూపరింటెండెంట్ ఎస్.ఎన్.వి.సత్యనారాయణ, వసతి గృహ సంక్షేమ అధికారులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి కుటుంబ సమేతంగా విచ్చేసిన జస్టిస్ జ్యోతిర్మయి




అన్నవరం , ఏప్రిల్14 (శ్రీచక్ర): కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం అన్నవరం శ్రీ సత్యదేవుని సన్నిధికి కుటుంబ ఏపీ హైకోర్టు జడ్జి వెంకట జ్యోతిర్మయి ప్రతాప సోమవారం సమేతంగా విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు దేవస్థానం సంప్రదాయం ప్రకారం ఆలయ మర్యాదలతో పూర్ణకుంభస్వాగతంపలికారు.స్వామిఅమ్మవార్ల వ్రతం ఆచరించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం వేద పండితులు జడ్జి కుటుంబసభ్యులకు ఆశీర్వచనములు అందించారు. ఆలయ ఈఓ వీర్ల. సుబ్బారావు, అధికారులు స్వామివారి చిత్రపటాన్ని , ప్రసాదాన్ని అందజేశారు.

## ప్రేమించి పెళ్లి చేసుకున్నా...చిత్రహింసలే గర్భిణి గొంతు నులిమి హత్యచేసిన భర్త

విశాఖపట్టణం,ఏప్రిల్14 విశాఖనగరంలోని మధురవాడలో దారుణం చోటు చేసుకుంది. నిడు గర్భణజ భరత్ చేతిలో హత్యకు గురయ్యింది. స్థానిక ఆర్టీసీ కాలనీలో నిండు గర్భిణి హత్యకు గురయ్యారు. పీఎంపాలెం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ కాలనీలోని ఓ ఆపార్ట్‌మెంట్‌లో జ్ఞానేశ్వర్, అతడి భార్య అనూష (27) నివసిస్తున్నారు. మూడేళ్ల క్రితం ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె 8 నెలల గర్భిణి. ఏదో విషయంలో సోమవారం ఉదయం వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో జ్ఞానేశ్వర్.. ఆమె గొంతు గట్టిగా నొక్కేశాడు. దీంతో ఆమె ఊపిరి అందక అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వెంటనే స్థానికుల సాయంతో ముందుగా ప్రైవేటు ఆస్పత్రికి, అక్కడి నుంచి కేజీహెచ్‌కు అతడే తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు.

# నేటి మన జీవన విధానానికి అంబేద్కర్ రాజ్యాంగమే సర్వోన్నతం.రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్రబోస్.



రామచంద్రపురం , ఏప్రిల్ 14(శ్రీచక్ర)నేటి మన జీవన విధానానికి అంబేద్కర్ రచించిన సర్వోత్కృష్టమైన రాజ్యాంగమే బాసటగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన అనేక అంశాలపై సర్పంచ్ అధ్యక్షతన చట్టబద్ధ గ్రామ సభా సమావేశం నిర్వంచారు.గ్రామ సభలో జరిగిన అంబేద్కర్ వేడుకలకు పిల్లి సుభాష్ చంద్ర బోస్ ముఖ్య అతిథిగా పాల్గొని రాజ్యాంగ రూప కల్పనలోని విశేషాలను వివరించారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించిన సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును ఈసంధర్భంగా అభినందించారు.గోదావరి కవి డాక్టర్ ర్యాలి శ్రీనివాస్ ఆత్మీయ అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అంబేద్కర్




జీవితంలో అనుభవించిన ఏ దుస్థితికి భారతీయ పౌరుడు లోను కాకూడదననే ఒకే ఒక్క దృఢ సంకల్పం ఆయన చేత రాజ్యాంగానికి అంకురార్పణ చేయించిందని అన్నారు. సర్వోత్కృష్టమైన మన రాజ్యాంగం నిత్య పూజనీయమని చెప్పారు. ప్రముఖ రచయితలు ఆర్వీవీ రాజా,గరగ రామ కృష్ణ,వే టూ రిపోర్టర్ చల్లా శ్రీనివాస్ పాల్గొని అంబేద్కర్ జీవిత విశేషాలను సభకు వివరించారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క ఆశయాలు,ఓర్పు సహనం పట్టుదల విజ్ఞానం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని అంబేద్కర్ గురుంచి తెలియజేసారు.అంబేద్కర్ గురుంచి ఎంత అధ్యయనం చేసినా ఇంకా ఇంకా తెలుసుకోవసినది చాలా ఉంటుందని,అందుకే ఇలాంటి వక్తృత్వ పోటీలు నిర్వహించడం వలన అంబేద్కర్ గురించి అనేక విషయాలు తెలుసుకొనే అవకాశం ఉంటుందని చెప్పారు.అనంతరం సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ చేతుల మీదుగా అతిథులకు రచయితలకు సత్కార్యాలు నిర్వహించారు.విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాశి రాకేష్ కుమార్, గ్రామ రెవిన్యూ అధికారి నరహరశెట్టి సత్తిబాబు,ఉప సర్పంచ్ నీలం భవాని,వార్డ్ సభ్యులు, దళిత నాయకులు,హసన్ బాద జై భీమ్ యువజన సంఘం నాయకులు,గ్రామ పెద్దలు,సచివాలయం, అంగన్వాడి, రెవిన్యూ,డ్వాక్రా సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక లోడుతో టిప్పర్ చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి

## జగన్నాధగిరి వద్ద రోడ్డు ప్రమాదం






కాజులూరు, ఏప్రిల్ 14( శ్రీచక్ర)గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక లోడుతో వెళ్తున్న ఒక టిప్పర్ చెట్టుకు ఢీకొని ప్రమాదంలో ఓనర్ కమ్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా క్లీనర్ స్థానంలో ఉన్న మరో డ్రైవర్ తీవ్ర గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోనికి వెళితే కరప మండలం నడకుదురుకు చెందిన రావుల శ్రీనివాసరావు లారీపై రామచంద్రపురం మండలం దాక్షరామం శివారు వేగాయమ్మపేటకు చెందిన పిల్లి శ్రీనివాసు డ్రైవరుగా పనిచేస్తున్నారు. వీరు తరచూ కొటిపల్లి, కపిలేశ్వరపురం తదితర ఇసుకర్యాంపుల నుంచి కాకినాడకు ఇసుక తరలిస్తుంటారు. సోమవారం. క్లీనర్ సెలవు పెట్టడంతో ఓనరైన రావుల శ్రీనివాసరావు లారీ ఎక్కాడు. ఈ క్రమంలో డ్రైవరైన పిల్లి శ్రీనివాసును క్లీనరు సీటులో కుర్చోబెట్టి తాను డ్రైవింగ్ చేస్తున్నాడు. జగన్నదగిరి వద్ద కోరంగి కెనాల్ రోడ్డుకు వచ్చేసరికి డ్రైవింగ్ అదుపుతప్పి వేగంగా వెల్లుతున్న లారీ రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టింది. ఈ సంఘటనలో చెట్టు వెళ్ళతో సహ విరిగిపడగా లారీ ముక్కలు,ముక్కలుగా విరిగి పల్టీకొట్టింది. డ్రైవరు సీటులో ఉన్న రావుల శ్రీనివాసరావు, క్లీనరు సీటులో ఉన్న పిల్లి శ్రీనివాసు లారీ శకలాలు క్రింద ఇరుక్కున్నారు. స్థానికులు గమనించి గొల్లపాలెం పోలీసులకు సమాచారమివ్వగా పోలీసులు వచ్చి జేసీబి సహాయంతో లారీ శకలాలకింద ఉన్న ఇరువురిని భయటకు తీసారు. అయితే అప్పటికే లారీ ఒనరైన రావుల శ్రీనివాసరావు (52) మృతి చెందగా డ్రైవరు పిల్లి శ్రీనివాసరావు తీవ్ర గాయాలపాలయ్యాడు. 108 అంబులెన్సులో స్థానికులు అతనిని కాకినాడ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసులకు తరలించారు.కేసుని గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాజులూరు బిజెపి శ్రేణులు అంబేద్కర్ ఘననివాళులు




కాజులూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర)డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, బిజెపి రాష్ట్ర జిల్లా నేతల పిలుపుమేరకు కాజులూరు మండల బిజెపి శ్రేణులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాననీయం, విద్యాప్రదాత, కార్మికులు పాలిట దైవం, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు మండల వ్యాప్తంగా జరిగాయి, భారతీయ జనతా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుణ్యమంతుల శివాజీ, విరివిగా పాల్గొన్నారు, ముందుగా ఆ మహానీయుని శిలావిగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, భారతదేశం ఇంత నిష్టగా ఈరోజు ప్రపంచవ్యాప్త విశ్వ గురువుగా ఎదుగుతుందంటే, కారణం దానికి పూర్తిగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని అన్నారు, ఈ సందర్భంగా అనేక చోట్ల వారికి గుర్తుగా వారిని ఎన్నడూ మరవకూడదు ప్రజలు ప్రతి ఒక్క హృదయంలోనూ ఉంచుకోవాలనే విదంగా అంబెద్కర్ చిత్రపటాలు ఉప్పు మిల్లి గ్రామంలో పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా ఇన్చార్జి పినిపే సతీష్ చంద్ర, మండల ప్రధాన కార్యదర్శిలు వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, ఒగ్రే సుబ్బారావు,తలాటం అమ్మాజీ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, మండల యువమోర్చా నాయకులు సాయి, నరేంద్ర, జక్కా శ్రీనివాసరావు, గుండారపు శ్రీను, యువకులు మహిళలు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు మంచి చేయాలన్నది డాక్టర్ ఇస్మాయిల్ ఆలోచనా విధానం

### గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెడతాం

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

కర్నూలు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): పేద ప్రజలకు మంచి చేయాలన్నది దివంగత డాక్టర్ ఇస్మాయిల్ ఆలోచనా విధానమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. సోమవారం డాక్టర్ ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా కొత్తపేటలోని ఆయన సమాధి వద్ద మంత్రి టి.జి భరత్ నివాళులర్పించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ రూ.2కే వైద్యం చేస్తూ పేదల డాక్టర్‌గా ఆయన పేరు పొందారన్నారు. దేశ వ్యాప్తంగా డాక్టర్ ఇస్మాయిల్‌కు మంచి పేరు ఉందన్నారు. అందుకే ఆయన పేరు చిరస్థాయిలో నిలిచిపోయేలా నగరంలోని గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెట్టేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు సేవ చేయాలన్న ఆయన ఆలోచనా విధానం అందరికీ స్ఫూర్తి అవ్వాలన్నారు. తన తండ్రి టి.జి వెంకటేష్ కు, డాక్టర్ ఇస్మాయిల్‌తో ఎంతో మంచి అనుబంధం ఉందన్నారు. ఎవ్వరిని అడిగినా వీరిద్దరినీ రామ్, రహీమ్ అని పిలిచేవారని మంత్రి టి.జి భరత్ చెప్పారు. మంత్రి టి.జి భరత్ వెంట ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



# మోడరన్ పెంటాథ్లాన్ రాష్ట్ర చైర్మన్ గా: డా చప్పిడి




కాజులూరు, ఏప్రిల్ 14(శ్రీచక్ర) మోడరన్ పెంటాతలాన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం విజయవాడలోని ట్రీబో ఎంపైర్ హోటల్ నందు రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికలు డాక్టర్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏకగ్రీవంగా జరిగాయి .రాష్ట్ర చైర్మన్ గా డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ వెలగపూడి ఉజ్వల్( విజయవాడ) కార్యదర్శిగా డాక్టర్ మోనికా కోశాధికారిగా శ్రీమతి డింపుల్ కృష్ణ ( విజయవాడ) ఉపాధ్యక్షులుగా మనోహర్ రెడ్డి (అనంతపురం ) సంయుక్త కార్యదర్శిగా బి ఎన్ వి ప్రసాద్ (కాకినాడ )కార్యనిర్వాహక కార్యదర్శిగా కె కృష్ణ (చిత్తూరు ) కార్యవర్గ సభ్యులుగా హాజీరా బేగం (ప్రకాశం )సూర్యనారాయణ (ఏలూరు )ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు విద్యా, ఐటీ శాఖామాత్యులు లోకేష్ , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం క్రీడలకు మంచి ప్రోత్సాహకాలు ఇచ్చి అభివృద్ధిలో తీసుకు వెళుతున్నట్టు ఆ విధంగానే మేము నిర్వహించే ఈ మోడరన్ పెంట తలాన్ క్రీడను మరింత ముందుకు తీసుకెళ్లి విస్తృత పరచాలని అనుకుంటున్నట్టు తెలియజేశారు అలాగే వచ్చే2026 సంవత్సరం జనవరి నెలలో మేఘాలయలో జరిగే నేషనల్ గేమ్స్ లో మన రాష్ట్రం నుంచి పెంటాతలాన్ క్రీడ తరపున మంచి మెడల్స్ సాధించే దిశగా కృషి చేస్తామని తెలియజేశారు నూతన అధ్యక్షులు ఉజ్వల్ మాట్లాడుతూ ఈ క్రీడకు సంబంధించి సాధ్యసాద్యాలు అలాగే ఎక్విప్మెంట్స్ మిగిలినవన్నీ కూడా ఆలోచించి మంచిగా పిల్లలకు ఉపయోగపడే దిశగా క్రీడను అభివృద్ధి చేస్తామని తెలియజేశారు .అలాగే కోశాధికారిగా ఎన్నుకోకాబడిన డింపుల్ కృష్ణ మాట్లాడుతూ తను మంచి స్విమ్మర్ నని ఈ గేమును మంచిగా ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ మీ అందరి సహకారంతో ఈ క్రీడను ముందుకు తీసుకెళ్తామని మంచి క్రీడాకారులను పరిచయం చేయాలని కోరారు .కార్యక్రమంలో అలయన్స్ క్లబ్స్ సౌత్ మల్టిపుల్ కోశాధికారి వనం శ్రీనివాసరావు సాంబశివరావు గుంటూరు కి చెందిన స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు శివాజీ క్రీడా సర్టిఫైడ్ కోచ్ కట్టాజగన్ రాజేంద్ర పద్మావతి వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్




కర్నూలు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర): ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన విధానానికి అనుగుణంగా పనిచేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. సోమవారం కర్నూల్లోని మౌర్య ఇన్‌లో కాన్ఫిడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రెప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ (కోవె), ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సంయుక్త ఆధ్వర్యంలో పౌష్టిక్ పేరుతో చిరుధాన్యాలతో కేక్స్ , బిస్కట్స్ తయారీ పై జరిగిన మూడు నెలల శిక్షణా శిభిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు మిల్లెట్స్ తో తయారుచేసిన కేక్, పీజా, ఇతర వంటకాలను పరిశీలించారు. అనంతరం శిక్షణ ముగించుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ మహిళలకు సొంతంగా ఆదాయం సంపాదించేందుకు మిల్లెట్స్‌తో వంటకాలు తయారుచేసేందుకు శిక్షణ ఇచ్చిన నిర్వాహకులకు అభినందనలు తెలుపుతున్నట్లు మంత్రి చెప్పారు. మహిళలు సొంతంగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఏదైనా ప్రాజెక్టు తయారుచేసుకొని ముందుకొస్తే తమ ప్రభుత్వం తరుపున, తమ టిజివి సంస్థల తరుపున ప్రోత్సాహం అందిస్తామన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామికవాడలో ల్యాండ్ అందుబాటులో ఉందని.. డిపిఆర్ తయారుచేసి ఇస్తే ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ల్యాండ్ ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడాల్సిన అవసరం ఉందన్నారు. కర్నూలు నగరంలో చాలా మంది మహిళలు ఇప్పటికీ బీడీలు తయారుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. మిల్లెట్స్ వంటకాలను తయారుచేస్తూ సంపాదించేలా స్థానిక మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అనంతరం మిల్లెట్స్ వంటకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ శిలాయ్ జాకీ, కోవె నేషనల్ డైరెక్టర్ సుమన్ కుమార్, కోవే ఇండియా నేషనల్ సెక్రటరీ అపర్ణ, జాయింట్ సెక్రెటరి రాధిక చౌదరి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కర్నూలు అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలు

### మామిడి,బొప్పాయి పంటలకు తీవ్రనష్టం




విజయవాడ,ఏప్రిల్14 అకాల వర్షాలు పంటలను దెబ్బతీసాయి. అన్నదాతలు కోరుకోలేకుండా చేశాయి. అన్నదాతలకు అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వర్షాలు, వడగండ్ల వానకు భారీగా పంట నష్టం వాటిల్లింది. ఈదురుగాలతో కూడిన వర్షంతో పంటలు నేలరాలాయి. చేతికొచ్చిన పంట నేలకొరగడంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రధానంగా మామిడి, బొబ్బాయి, మొక్కజొన్న పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు నియోజకవర్గంలో భారీ ఈదురు గాలులతో ఆకాల వర్షం పడటంతో పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. పగలు ఎండ వేడి సాయంత్రం గాలి దుమ్ములతో ప్రజానీకం తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి. ఈదురు గాలులకు పలు చోట్ల భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. తిరువూరు పట్టణంలో గాలులకు హోర్డింగ్‌లు, కరెంటు- స్థంబాలు నేలకొరిగాయి. తిరువూరు పట్టణంలో రాత్రి నుంచి కరెంట్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి తిరువూరు మార్కెట్ యార్డ్‌లో 1000కి పైగా ధాన్యం బస్తాలు తడిసిముద్దయ్యాయి. ఆరుగాలం కష్టంచి పండిన ధాన్యం తడవటంతో తీవ్ర నష్టం వాటిల్లింది అని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. తిరువూరు నియోజకవర్గంలో ఈదురు గాలుల బీభత్సం సృష్టించాయి. మామిడి, బొబ్బాయి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన మొక్కజొన్న, బొబ్బాయి,మామిడికాయలు నెలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికే లక్షల రూపాయలు పెట్టు-బడి పెట్టామని వరి పంట చేతికొచ్చిన సమయంలో పంట నష్టం జరగడంతో తీవ్రంగా నష్టపోయామని రైతుల ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి తమకు నష్ట పరిహారం అందచేయాలని రైతులు కోరుతున్నారు.ఇటు- తెలంగాణలోనూ రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. అకాల వర్షాలతో రైతులు బెంబేలెత్తి పోతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. వరంగల్, జనగామ, సమీప గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఈ వర్షాని వడగళ్ల వాన ధాటికి రైతులు తీవ్రంగా నష్టపోయాం మామిడి రైతులు అయితే తీవ్రంగా నష్టపోయారు.

# శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి

### కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు





తిరుమల,ఏప్రిల్14 : ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె బస చేశారు.



# స్పోర్ట్స్ న్యూస్

# కావ్య మారన్ సో స్వీట్.. వారిలా కాదు: భువనేశ్వర్ కుమార్






సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్‌పై ఆ జట్టు మాజీ పేసర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) బౌలర్ భువనేశ్వర్ కుమార్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఆమె చాలా మంచిదని, ఆటగాళ్లకు ఎప్పుడూ అండగా నిలిచేదని తెలిపాడు. ఐపీఎల్ 2014 నుంచి ఐపీఎల్ 2024 సీజన్ వరకు మొత్తం 11 ఏళ్ల పాటు ఆరెంజ్ ఆర్మీకి ప్రాతినిథ్యం వహించిన భువనేశ్వర్ కుమార్ తాజా సీజన్‌లో ఆర్‌సీబీకి ఆడుతున్నాడు.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును వీడటంపై అతను తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. 11 సీజన్ల పాటు ఆ జట్టుకు ఆడి.. ఆర్‌సీబీలోకి రావడం కొంచెం కష్టంగానే ఉందని చెప్పాడు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ గురించి భువీ మాట్లాడిన ఓ పాత వీడియోను ఆరెంజ్ ఈర్మీ ఫ్యాన్స్ వైరల్ చేస్తున్నారు. ఈ వీడియోలో కావ్య మారన్‌ను భువనేశ్వర్ కుమార్ ఆకాశానికెత్తాడు.అభిషేక్ శర్మ సెంచరీ సెలెబ్రేషన్స్.. ఆ పేపర్‌లో ఏం రాసి ఉందంటే..?"అభిషేక్ శర్మ సెంచరీ సెలెబ్రేషన్స్.. ఆ పేపర్‌లో ఏం రాసి ఉందంటే..?"జట్టు ప్రదర్శనతో కావ్య మారన్ తీవ్ర బాధకు గురైనా, కలత చెందినా ఏ రోజు కూడా ఆటగాళ్లను ఒక్క మాట అనలేదని తెలిపాడు. కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టినా.. ఏ రోజు కూడా టీమ్ సెలెక్షన్, ఆన్ ఫీల్డ్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదన్నాడు.'కావ్యమారన్ జట్టు ఓనర్. ఆమె ఈ జట్టు కోసం ఎంతో పెట్టుబడి పెట్టారు. వరుస పరాజయాలు ఎదురైతే ఆటగాళ్లలానే ఓనర్ కూడా ఎంతో మానసిక వేదనకు గురవుతారు. కానీ ఏ రోజు కావ్య మారన్ ఒక్క ఆటగాడిని కూడా ప్రత్యక్షంగా.. పరోక్షంగా ప్రశ్నించలేదు. కోచ్‌ల పనితీరును తప్పుబట్టలేదు. మేం బాగా ఆడకపోయినా.. మాకు అండగానే నిలిచింది.'అని భువనేశ్వర్ కుమార్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్‌లో పాపులారిటీ కలిగిన జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒకటి. ఆ జట్టు విధ్వంసకర బ్యాటింగ్‌తో పాటు ఓనర్ కావ్య మారన్ తీరు సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఐపీఎల్ 2016 నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ వ్యవహారాలను చూస్తున్న కావ్య మారన్.. ప్రతీ సీజన్‌లో తమ జట్టు ఆడే మ్యాచ్‌లకు హాజరై సందడి చేస్తోంది. మెగా వేలంలోనూ తెలివిగా వ్యవహరించి ఆటగాళ్లను కొనుగోలు చేస్తోంది. కావ్య మారన్ కోసమే మ్యాచ్‌లకు వచ్చే ఆటగాళ్లు కూడా చాలా మంది ఉన్నారు.ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 6 మ్యాచ్‌ల్లో 2 విజయాలు సాధించింది. వరుసగా 4 పరాజయాల తర్వాత పంజాబ్ కింగ్స్‌పై అదిరిపోయే విజయాన్నందుకుంది. తమ తదుపరి మ్యాచ్‌ను ముంబై ఇండియన్స్‌తో గురువారం ఆడనుంది.

# నా 9 ఏళ్ల కూతురు కోసమే ఇలా చేశా..!: ముంబయి 'కర్ణ్'డు

విజయానికి ఆఖరి 9 బంతుల్లో మరో 15 పరుగులు అవసరం. దీంతో ముంబయి ఇండియన్స్ పై ఛేదనలో దిల్లీ క్యాపిటల్స్ దే విజయం అని అంతా అనుకున్నారు. కానీ ఒక్కసారిగా కథ మారిపోయింది. గెలుపు ముంగిట ఉన్న దిల్లీకి రనౌట్లు కొంప ముంచాయి. వరుసగా మూడు బంతుల్లో ముగ్గురు బ్యాటర్లు రనౌట్ అవ్వడంతో దిల్లీ కథ ముగిసి.. ముంబయి విజయం సాధించింది.అయితే ఈ విజయంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన కర్ణ్ శర్మ కూడా (3/36) అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్‌ను ముంబయి వైపునకు తిప్పాడు. ముంబయి ఇండియన్స్.. 13వ ఓవర్ ముగిసిన తర్వాత బంతిని మార్చి బౌలింగ్ కు దిగింది. అయితే ఆ బంతికి మంచి గ్రిప్ దొరకడం వల్ల, కర్ణ్ శర్మకు అది అనుకూలంగా మారింది.దీంతో ఆ తర్వాతి ఓవర్‌లోనే కర్ణ్.. ట్రిస్టన్ స్టబ్స్‌ను ఔట్ చేశాడు. అనంతరం వెంటనే కేఎల్ రాహుల్ ను కూడా పెవిలియన్ పంపి మ్యాచును ముంబై వైపునకు టర్న్ చేశాడు. అప్పటికే ముందుగా కర్ణ్.. అభిషేక్ పోరెల్ వికెట్ కూడా పడగొట్టాడు. దీంతో అతడు మూడు వికెట్లు పడగొట్టి ముంబయి విజయంలో కీలకంగా వ్యవహరించాడు.మ్యాచ్ విజయం అనంతరం కర్ణ్ మాట్లాడుతూ.. "నా కష్టం ఫలించినందుకు చాలా సంతోషంగా ఉంది. అవకాశం వచ్చినప్పుడల్లా నా వంతు కృషి చేయాలని కోరుకుంటాను. ఇది పెద్ద టోర్నమెంట్. కేవలం 12 మంది మాత్రమే ఆడగలరు. నేను నా ప్రాక్టీస్ పై మాత్రమే దృష్టి పెట్టగలను. మిగిలినవి నా చేతుల్లో లేవు. కేఎల్ రాహుల్ వికెట్ నా ఫేవరెట్. ఆ సమయంలో ఆ క్యాచ్ ఎంతో కీలకమైంది. అవకాశం వచ్చినప్పుడు బాగా ఆడాలని, జట్టు గెలవాలని నేను ఎంతో ప్రార్థిస్తాను. మొదటి ఇన్నింగ్స్‌లో మంచు లేదు, బంతిని మార్చడం వల్ల మాకు కొంత ఎక్కువ గ్రిప్ లభించింది. అది మంచి విషయం." అని కర్ణ్ చెప్పుకొచ్చాడు.కర్ణ్ శర్మ.. తన చిన్నారి కూతురు కోసమే ఆడుతున్నట్లు చెప్పాడు. ఆ చిన్నారే తన స్ఫూర్తి అని చెప్పుకొచ్చాడు. "నా కూతురు వయసు 9 సంవత్సరాలు, ఆమెనే నాకు స్ఫూర్తి. ఆమెను చూసే బాగా ఆడాలని, ఆమె కోసం మ్యాచ్‌లు గెలవాలని నాకు ప్రేరణ వస్తుంది." అని కర్ణ్ శర్మ పేర్కొన్నాడు.





# సెంచరీ బాదితే గిఫ్ట్‌గా హెయిర్ డ్రయర్ ఇవ్వడం ఏంట్రా?






ఐపీఎల్‌కు పోటీగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్వహిస్తోన్న పీఎస్ఎల్ పై సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎక్కువైపోయింది. ఆ దేశపు మాజీ క్రికెటర్లు ఎంతో గొప్పగా చెప్పుకున్న పీఎస్ఎల్ 2025 సీజన్ అంతా తుస్సు మనిపించేలా కనిపిస్తోంది. తాజాగా ఈ పీఎస్ఎల్‌లో ఓ సెంచరీ వీరుడికి.. జట్టు యాజమాన్యం ఇచ్చిన బహుమతి నెట్టింట నవ్వులు పూయించడంతో పాటు చర్చనీయాంశంగా మారింది.పీఎస్ఎల్ లో భాగంగా కరాచీ కింగ్స్ వర్సెస్ ముల్తాన్ సుల్తాన్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచులో ఇద్దరు వీరులు సెంచరీతో మెరిశారు. ఒకరు ముల్తాన్ సుల్తాన్ కెప్టెన్ రిజ్వాన్ (9 ఫోర్లు, 6 సిక్సుల సాయంతో 63 బంతుల్లో 105) అయితే.. మరొకడు కరాచీ కింగ్స్ జట్టులోని జేమ్స్ విన్స్ (14 ఫోర్లు, 4 సిక్సుల సాయంతో 43 బంతుల్లో 101). అయితే ఈ పోరులో వార్నర్ నేతృత్వంలోని కరాచీ కింగ్స్ 4 వికెట్ల తేడాతో గెలిచింది. జేమ్స్ విన్స్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.విన్స్ సెంచరీ ప్రదర్శనకు గానూ మోస్ట్ రిలయబుల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పేరుతో అతడికి మరో అవార్డు కూడా దక్కింది. అదే హెయిర్ డ్రయర్. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో నెటిజన్లు హెయిర్ డ్రయర్ ఇవ్వడం ఏంట్రా అంటూ మీమ్స్ క్రియేట్ చేసి ట్రోల్స్ చేస్తున్నారు. తర్వాతి మ్యాచులో షాంపును లేదా షేవింగ్ క్రీమ్ లు కూడా ఇస్తారేమో అంటూ ఫన్నీగా కామెంట్లు చేస్తున్నారు. పైగా లీగ్ నిర్వాహకులు స్టేడియంలో లక్కీ గిఫ్ట్ పేరిట ఓ బైక్ ను ప్రదర్శనకు ఉంచారు. దీంతో వచ్చే ఏడాది సైకిల్ ను పెడతారేమో అంటూ మీమ్స్ షేర్ చేస్తున్నారు.

# సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు బసచేసే హోటల్‌లో అగ్నిప్రమాదం



హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్‌హోటల్‌లో అగ్నిప్రమాదం జరిగింది. మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన హోటల్ యాజమాన్యం వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. మొదటి అంతస్తులో విద్యుత్ వైర్లు కాలడంతోనే ప్రమాదం జరిగినట్లు ఫైర్ సిబ్బంది తెలిపారు. ప్రస్తుతం హోటల్‌లో పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు చెప్పారు. ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ఆ హోటల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు బస చేస్తున్నట్లు తెలుస్తోంది. మంటల ధాటికి పరిసర ప్రాంతాల్లో దట్టంగా పొగలు అలముకున్నాయి. దీంతో హోటల్‌లో అలజడి చెలరేగింది. టూరిస్టులు, సిబ్బంది భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు.

# చెన్నై జట్టులో 17 ఏళ్ల కుర్రాడు.. టాపార్డర్‌లో దుమ్మురేపుతాడా..?






ఐపీఎల్ 18వ సీజన్‌లో పేలవ ప్రదర్శనతో నిరాశపరుస్తున్న చెన్నై సూపర్ కింగ్స్‌కీలక నిర్ణయం తీసుకుంది. టోర్నీ నుంచి నిష్క్రమించిన సారథి రుతురాజ్ గైక్వాడ్ స్థానాన్ని భర్తీ చేయనుంది. టాపార్డర్‌లో యువ బ్యాటర్‌కు చోటు కల్పించింది సీఎస్కే. రంజీల్లో ముంబై జట్టుకు ఆడే ఓపెనర్ ఆయుష్ మహత్రే ను స్క్వాడ్‌లోకి తీసుకుంది. దాంతో, సూపర్ కింగ్స్ స్క్వాడ్‌లో పృథ్వీ షా భాగం కానున్నాడనే వార్తలకు చెక్ పడింది.'ఎడమ మోచేతి గాయంతో టోర్నీ నుంచి నిష్క్రమించిన కెప్టెన్ రుతురాజ్ స్థానంలో ఆయుష్‌ను తీసుకున్నాం. రంజీల్లో పరుగుల వరద పారిస్తున్న ఈ యువకెరటం రెండు రోజుల్లోని ముంబైలో మా స్క్వాడ్‌తో కలుస్తాడు' అని సీఎస్కే యాజమాన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది.నిరుడు అక్టోబర్‌లో ముంబై జట్టు తరఫున దేశవాళీ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు ఆయుష్. వచ్చీ రాగానే తన సత్తా చాటుతూ విధ్వంసక ఇన్నింగ్స్‌లతో ముంబైకి కొండంత ఆస్తిగా మారాడీ యంగ్‌స్టర్. 9 ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో 504 రన్స్ కొట్టాడీ చిచ్చరపిడుగు. ఇందులో రెండు సెంచరీలు, ఒక అర్ధ శతకం ఉన్నాయి.ఇక సెవెన్ లిస్ట్ ఏలో 458 పరుగులు సాధించాడీ కుర్ర బ్యాటర్. రంజీల్లో ఇరగదీసిన ఈ డాషింగ్ ఓపెనర్.. ఐపీఎల్ 18వ సీజన్ ముందు జరిగిన మెగా వేలంలో రూ.30 లక్షల కనీస ధరకు పేరు రిజిష్టర్ చేసుకున్నాడు. కానీ, అప్పుడు అతడిని ఏ ఫ్రాంచైజీ కొనేందుకు ఆసక్తి చూపించలేదు.చెన్నై విషయానికొస్తే.. ఈ ఎడిషన్‌లో ఆ జట్టు ఆట పసికూనను తలపిస్తోంది. వరుసగా ఐదు మ్యాచుల్లో ఓడిన మాజీ ఛాంపియన్ పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. కెప్టెన్ రుతురాజ్ అనూహ్యంగా వైదొలగడంతో టాపార్డర్‌లో ధాటిగా ఆడగల బ్యాటర్ కొరత ఏర్పడింది. అందుకే.. గైక్వాడ్ స్థానాన్ని పరుగుల ఆకలితో ఉన్న ఆయుష్‌తో భర్తీ చేయాలని నిర్ణయించుకుంది. గైక్వాడ్ మోచేతికి గాయంతో ఎంఎస్ ధోనీమళ్లీ పగ్గాలు చేపట్టాడు. ఏప్రిల్ 14, సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో చెన్నై తలపడనుంది.

# 35 లక్షల ఖరీదైన వైద్య పరికరాలు ఆస్పత్రికి విరాళం ఇచ్చిన శుభమన్ గిల్




మొహాలీ: భారత క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్ ఔదార్యాన్ని ప్రదర్శించారు. మొహాలీలో ఉన్న ఫేజ్ 4 సివిల్ హాస్పిటల్‌కు మెడికల్ పరికరాలను డోనేట్ చేశారు. సుమారు 35 లక్షల ఖరీదైన హెల్త్‌కేర్ ఎక్విప్మెంట్‌ను శుభమన్ అందజేసినట్లు తెలుస్తోంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ(సీఎస్ఆర్) ప్రోగ్రామ్‌లో భాగంగా క్రికెటర్ శుభమన్ సీక్రెట్‌గా ఆ డొనేషన్ చేశారు. ఆ ప్రాంతంలో వైద్య సేవల్ని మరింత బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో గిల్ ఆ ఛారిటీలో పాల్గొన్నారు.విరాళం ఇచ్చిన ఎక్విప్మెంట్‌లో వెంటిలేటర్లు, ఐసీయూ బెడ్లు, ఆపరేషన్ థియేటర్ టేబుళ్లు, సీలింగ లైట్లు, సిరంజి పంపులు, ఎక్స్ రే మెషీన్లు ఉన్నట్లు సివిల్ సర్జన్ డాక్టర్ సంగీత జైన్ తెలిపారు. ఆస్పత్రికి విరాళం అందజేసిన గిల్‌కు ఆ డాక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ రిక్వైర్మెంట్‌ను బట్టి .. ఆ ఎక్విప్మెంట్‌ను కేటాయించనున్నట్లు ఆమె చెప్పారు. మొహాలీ పట్టణంతో గిల్‌కు అనుబంధం ఉంది. ఆ సిటీలోనే అతను క్రికెట్ శిక్షణ పొందాడు. ప్రస్తుతం అక్కడే ఇల్లు కట్టుకుంటున్నాడు.

# కరుణ్ క్షమాపణలు చెప్పినా.. కోపాన్ని తగ్గించుకోని బుమ్రా.. ఆ టైంలో రోహిత్ రియాక్షన్ చూడాల్సిందే..

న్యూఢిల్లీ:ముంబైతో జరిగిన ఐపీఎల్‌మ్యాచ్‌లో ఢిల్లీ బ్యాటర్ కరుణ్ నాయర్ చెలరేగి ఆడాడు. ఆ మ్యాచ్‌లో డీసీ ఓడినా.. నాయర్ మాత్రం తన స్ట్రోక్ ప్లేతో ఆకట్టుకున్నాడు. అతను క్రీజ్‌లో ఉన్నంత సేపు.. ఇక ఆ జట్టు గెలుస్తుందేమో అన్న టెన్షన్ పుట్టించాడు. అయితే కరుణ్ నాయర్ జోరుమీదున్న సమయంలో.. పిచ్‌పై ఓ సంఘటన జరిగింది. బుమ్రా బౌలింగ్‌లో రెండో రన్ కోసం ప్రయత్నించిన కరుణ్.. బంతిని చూస్తూనే పరుగు తీశాడు. ఆ క్రమంలో బుమ్రాను ఢీకొట్టాడు. అయితే ఆ ఘటన పట్ల ముంబై బౌలర్ బుమ్రా ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. నాయర్ కావాలనే తనను ఢీకొట్టినట్లు వాదించాడు.జరిగిన సంఘటన పట్ల కరుణ్ క్షమాపణలు చెప్పినా.. బుమ్రా మాత్రం తన కోపాన్ని తగ్గించుకోలేదు. ఇది అనుకోకుండా జరిగినట్లు ముంబై కెప్టెన్ హార్దిక్‌కు కరుణ్ చెప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఆ టైంలో ఫీల్డింగ్ చేస్తున్న రోహిత్ శర్మ ఓ వెరైటీ రియాక్షన్ ఇచ్చాడు. కరుణ్ వైపు చూస్తూ రోహిత్ టీజింగ్ చేశాడు. నవ్వుతూ తన తలను ఊపాడు. రోహిత్ ఇచ్చిన ఆ రియాక్షన్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది. ఉత్కంఠంగా సాగిన ఈ మ్యాచ్‌లో ముంబై 12 రన్స్ తేడాతో ఢిల్లీపై నెగ్గింది.






# బంగాళదుంప తింటే బరువు పెరుగుతారా?. ఎలా తింటే మంచిది?



బంగాళదుంప గురించి చాలా మంది అనేక అపోహలు ఉన్నాయి. దీనిని తింటే బరువు పెరుగుతారా? ఎలా తీసుకోవాలి అనే సందేహాలు ఉన్నాయి. బంగాళదుంపలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండడం వల్ల దీనిని బరువు పెరిగే ఆహారంగా భావించడం సహజమే. అయితే, బంగాళదుంపను సరైన పద్ధతిలో, సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకుంటే ఇది ఆరోగ్యానికి హానికరం కాదు. బంగాళదుంపలోని పోషక విలువలు బంగాళదుంప పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్లు, విటమిన్ అ, పొటాషియం, విటమిన్ ః6, డైటరీ ఫైబర్ వంటి పోషకాలు అందిస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉండడం వల్ల, ఇది శరీరంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. కానీ బంగాళదుంపను పక్షవతంగా మరియు అదనపు ప్రాసెసింగ్ లేకుండా తీసుకుంటే, ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." బరువు పెరగడంలో బంగాళదుంప పాత్ర బంగాళదుంపలో అధిక కార్బోహైడ్రేట్లు ఉండటం వలన, ఎక్కువగా తీసుకుంటే అదనపు కేలరీలు శరీరంలో చేరి కొవ్వుగా మారే అవకాశం ఉంటుంది. దీని వల్ల, అధిక పరిమాణంలో తీసుకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేయించిన బంగాళదుంపలు (ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్) అధిక నూనెతో తయారవుతాయి, ఇవి ఆరోగ్యానికి హానికరం. తగిన విధంగా ప్రాసెస్ చేయని బంగాళదుంపలు బరువు పెరిగేందుకు కారణం కావచ్చు. బంగాళదుంపను తగిన పద్ధతిలో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు సరైన విధానంలో బంగాళదుంపలను ఉడకబెట్టిన పద్ధతిలో తీసుకుంటే, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. తక్కువ పరిమాణంలో కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ ప్రాసెసింగ్ ఉన్న బంగాళదుంపలు శరీరానికి తగిన శక్తిని ఇస్తాయి, అందువల్ల ఇది శక్తి వనరుగా ఉపయోగపడుతుంది. బరువు పెరగకుండా తినడం ఎలా? తక్కువ పరిమాణంలో తీసుకోవడం: అధిక పరిమాణంలో కాకుండా, తగిన పరిమాణంలోనే బంగాళదుంపలు తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు చేరకుండా ఉంటుంది. వేయించకుండా ఉడికించడం, ఆవిరిలో వేపడం: ఉడకబెట్టిన బంగాళదుంపలు తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి. అవి నూనె , ఫ్యాట్‌ను తగ్గిస్తాయి, దీనివల్ల బరువు పెరగకుండా ఉంటుంది. సమతుల్య ఆహారంతో కలిపి తినడం: బంగాళదుంపలను ప్రోటీన్, ఇతర కూరగాయలతో కలిపి తింటే శరీరానికి పూర్తి పోషక విలువలు అందుతాయి. "ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!" బంగాళదుంపను తీసుకోవడంలో జాగ్రత్తలు బంగాళదుంపను అధికంగా వేయించి లేదా జంక్ ఫుడ్ రూపంలో తీసుకోవడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఎక్కువ చక్కెర ఉన్నవారికి ఇది తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది, ఎందుకంటే ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. సరైన పద్ధతిలో బంగాళదుంపలను తక్కువ పరిమాణంలో తీసుకుంటే, బరువు పెరిగే సమస్య తలెత్తదు. బంగాళదుంపలను ఆరోగ్యకరంగా తీసుకోవడం వల్ల శక్తిని అందించడంలో సహాయపడుతుంది, బరువు పెరగకుండా శరీరాన్ని సమతుల్యంగా ఉంచుతుంది.

# ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!

ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం అనేది ఆరోగ్య పరిరక్షణలో ఒక చక్కని సహజ పద్ధతిగా పరిగణించబడుతోంది. కరివేపాకు అనేది భారతీయ వంటలలో కీలకంగా ఉపయోగించే పత్రి, కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు మరింత విశాలంగా ఉన్నాయి. ఇది విటమిన్ ం, విటమిన్ ః, విటమిన్ అ, విటమిన్ ఇ, మరియు ఐరన్ వంటి పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయి. 1. జీర్ణశక్తిని మెరుగుపరచడం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది మరియు కడుపులో మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పౌష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." 2. మధుమేహం నియంత్రణ కరివేపాకు మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. ఖాళీ కడుపుతో దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కరివేపాకులో ఉండే యాంటీడయాబెటిక్ గుణాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రోజూ ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే, రక్తంలో గ్లూకోజ్ స్థాయి నిలకడగా ఉంటుందని అనేక



అధ్యయనాలు సూచిస్తున్నాయి. 3. ఐరన్ లోపాన్ని తగ్గించడం కరివేపాకులో పుష్కలంగా ఐరన్ ఉంటుంది, ఇది రక్తహీనత (అనేమియా) సమస్యను తగ్గించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల శరీరంలో ఐరన్ పెరుగుతుంది, తద్వారా రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి మెరుగుపడుతుంది. ముఖ్యంగా మహిళలకు ఇది చాలా ఉపయోగకరం, ఎందుకంటే వారిలో ఐరన్ లోపం ఎక్కువగా ఉంటుంది. 4. శరీరాన్ని డీటాక్స్ చేయడం కరివేపాకు డీటాక్స్ గుణాలు కలిగి ఉంది. ఖాళీ కడుపుతో దీనిని తింటే శరీరం నుండి హానికరమైన టాక్సిన్స్ తొలగిస్తాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది, అలాగే జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. ఇది శరీరాన్ని తేలికగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. "పచ్చిమాంసం ఫ్రిజ్ లో పెట్టి తర్వాత వండుకు తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!" 5. చర్మ సౌందర్యం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ వంటి పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది చర్మంపై ఉన్న ముడతలు, మొటిమలు, ఇతర సమస్యలను తగ్గిస్తుంది. క్రమంగా తినడం వల్ల చర్మం నిగారింపుగా, అందంగా ఉంటుంది. 6. హృదయ ఆరోగ్యం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి, ఇవి హృదయానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకుంటాయి, తద్వారా రక్త ప్రసరణ సరిగా జరుగుతుంది. దీని వల్ల హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకోవడం హృదయ ఆరోగ్యానికి ఉత్తమం. 7. కీళ్ళ నొప్పులు తగ్గడం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల కీళ్ళ నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకుంటే కీళ్ళ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరం. "పచ్చి కొబ్బరి తింటున్నారా? పోషకవిలువలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకోండి! " 8. జుట్టు ఆరోగ్యం కరివేపాకు తినడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే బీటా-కెరోటిన్ , ప్రోటీన్లు జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తాయి, జుట్టు రాలడం తగ్గించి, జుట్టును బలపరుస్తాయి. జుట్టు కాంతివంతంగా ఉండడానికి ఇది సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా ఈ ప్రక్రియను రోజూ పాటించడం వల్ల శరీరం మొత్తం శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

# ఆవలింతలు ఎందుకు వస్తాయో తెలుసా..?



ఆవలింత సాధారణ చర్య, అయితే ఎక్కువగా ఆవలిస్తే ఆలోచించాల్సిన విషయమే. మీరు ఎక్కువగా ఆవలిస్తున్నారా? దానికి కారణాలు ఇక్కడ తెలుసుకోండి, నివారణ మార్గాలను చూడండి. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉండొచ్చు. కొన్ని సాధారణ కారణాలు ఇవే: సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శరీరానికి అవసరమైన విశ్రాంతి లభించదు. దీంతో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శారీరకంగా లేదా మానసికంగా చాలా అలసిపోవడం కూడా ఆవలింతలకు దారితీస్తుంది.ఏమీ చేయకుండా బోర్‌గా ఉంటే ఆవలింతలు రావచ్చు. "మహిళలు లోదుస్తులు వల్ల లాభనష్టాలు ఇవే..!" గదిలో గాలి సరిగా లేకపోతే లేదా ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం వల్ల ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఆవలింతలు వస్తాయి.కొన్ని రకాల మందులు, ముఖ్యంగా నిద్ర మందులు, ఆవలింతలను ప్రేరేపిస్తాయి.స్లీప్ అప్నియా, అలర్జీలు, ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు కూడా ఆవలింతలకు కారణం కావచ్చు.పార్కిన్సన్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి.ఆందోళన, ఒత్తిడి వంటి భావోద్వేగాలు కూడా ఆవలింతలను ప్రేరేపిస్తాయి. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? పావుగంటలోనే మూడుసార్ల కంటే ఎక్కువగా ఆవలిస్తే ఆవలింతలతో పాటు వేరే ఆరోగ్య సమస్యలు కూడా ఉంటే ఆవలింతలు నిద్ర, పని లేదా రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తే ఆవలింతలను తగ్గించడానికి చిట్కాలు: సరిగ్గా నిద్రించండి. రోజూ వ్యాయామం చేయండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.తగినంత నీరు తాగండి.ఒత్తిడిని తగ్గించుకోండి.పరిసరాలను చల్లగా ఉంచండి.కాఫీ, టీ వంటి కాఫీన్ ఉన్న పానీయాలను తక్కువగా తాగండి. " నత్తలు తింటే ఏమౌతుందో తెలుసా..?" కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । ముఖ్యమైన విషయం: ఆవలింతలు సాధారణంగా తీవ్రమైన సమస్య కాదు.

# పండ్లు తినడం మంచిదా? జ్యూస్ తాగడం మంచిదా?




పండ్లు తినడం మంచి ఆరోగ్యకరమైన అలవాటుగా పరిగణించబడుతుంది. పండ్లలోని పోషకాలు, విటమిన్లు, ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అయితే, పండ్లు తినడం మరియు వాటి జ్యూస్ తాగడం మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. రెండింటి వల్ల కలిగే ప్రయోజనాలు, లోపాలు గురించి తెలుసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యకరమైన ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఫైబర్ అధికంగా ఉండటం: పండ్లలో సహజసిద్ధంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది మరియు ప్రాసెస్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. ఫైబర్ హృదయ ఆరోగ్యానికి మంచిది , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "సీతాఫలం ఆకులు కన్పిస్తే ఇంట్లో తెచ్చిపెట్టుకోండి.. ఎందుకంటే?" మధుమేహం ఉన్నవారికి మంచిది: పండ్లలోని చక్కెర సహజమైనది కాబట్టి, ఇది నెమ్మదిగా శరీరంలో శోషితమవుతుంది. దీని వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రించబడతాయి, ఇది మధుమేహం ఉన్నవారికి మంచి పరిష్కారం. యాంటీఆక్సిడెంట్లు అధికం: పండ్లలో విటమిన్ అ, విటమిన్ ం, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి, శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. డీహైడ్రేషన్ నుంచి రక్షించడం: పండ్లు సహజంగా నీటిని కలిగి ఉంటాయి, శరీరాన్ని ఆహ్లాదంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని పండ్లలో 80-90% నీటి శాతం ఉండటం వల్ల దాహం తీర్చడంలో, డీహైడ్రేషన్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. "రోజూ ఈ ఒక్క పండు తింటే చాలు రక్తపోటు రమ్మన్నా రాదు!" జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శరీరానికి తక్షణ శక్తి : జ్యూస్ త్రాగడం ద్వారా శరీరానికి వెంటనే గ్లూకోజ్ అందుతుంది, ఇది తక్షణ శక్తిని అందించడానికి ఉపయోగపడుతుంది. క్రీడాకారులు లేదా శరీర శ్రమ చేసే వారికి ఇది ఒక శక్తి వనరుగా పనిచేస్తుంది. : కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । బీ వెయిట్ మేనేజ్‌మెంట్: కొంతమంది మద్యం, మోటు పదార్థాలను తగ్గించడానికి జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరానికి తేలిక ఉంటుంది. పండ్లు తినడానికి సమయం లేకపోతే, జ్యూస్ త్రాగడం వేగంగా శక్తి ఇవ్వవచ్చు. వివిధ పండ్ల మిశ్రమం: పండ్లను మిక్స్ చేసి జ్యూస్ రూపంలో త్రాగడం ద్వారా వేర్వేరు పండ్లలోని పోషకాలను ఒకేసారి తీసుకోవచ్చు. ఈ పండ్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి!!" తేడాలు - లోపాలు ఫైబర్ లోపం: పండ్లను తినేటప్పుడు అందే ఫైబర్, జ్యూస్ తీసుకోవడం ద్వారా అందదు. జ్యూస్ త్రాగేటప్పుడు ఫైబర్ తొలగిపోతుంది, ఇది జీర్ణ ప్రక్రియలో కొంత నెమ్మదింపుగా ఉంటుంది. చక్కెర అధిక శాతం: జ్యూస్ తీసుకోవడం వల్ల పండ్లలోని సహజ చక్కెర నేరుగా శరీరానికి అందుతుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను త్వరగా పెంచుతుంది, ఇది మధుమేహం ఉన్నవారికి, లేదా అధిక బరువు ఉన్నవారికి నష్టం కలిగిస్తుంది. తక్కువ తృప్తి: పండ్లను తిన్నప్పుడు తృప్తి త్వరగా కలుగుతుంది, కానీ జ్యూస్ త్రాగినప్పుడు ఈ తృప్తి ఉండదు. దీనివల్ల ఎక్కువ మోతాదులో జ్యూస్ త్రాగి అదనపు క్యాలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. కృత్రిమ పదార్థాల మిశ్రమం: మార్కెట్లో లభించే పండ్ల రసాల్లో రసాయనాలు, కృత్రిమ చక్కెరలు కలపడం వల్ల అవి ఆరోగ్యానికి మంచి ఎంపిక కాకపోవచ్చు. ఇలాంటి వాటిలో ఆరోగ్యకరమైన పోషకాలు తగ్గిపోతాయి. పండ్లను సహజసిద్ధంగా తినడం చాలా మంచిది, ఎందుకంటే ఫైబర్ సహా ఇతర పోషకాలు పొందవచ్చు. జ్యూస్ త్రాగడం కూడా మంచిదే కానీ, అది ఎక్కువ చక్కెర తీసుకోకూడదని జాగ్రత్తగా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కాపాడుకునేందుకు రోజుకు కొన్ని పండ్లను తినడం ఉత్తమ ఎంపిక.

# రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాస్తే మంచిదేనా?

రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం అనేది చాలా మంది పాటించే సంప్రదాయం. దీని వల్ల జుట్టు ఆరోగ్యానికి కొంత మేలు జరుగుతుందని విశ్వసిస్తారు. అయితే, ఇది ప్రతి ఒక్కరికీ సరిపోదు, ఎందుకంటే జుట్టు రకం, ఆరోగ్య పరిస్థితి, తల చర్మం రకాన్ని బట్టి ఆయిల్ రాయడం మంచిదా లేదా అనేది మారుతుంటుంది. ఇది మంచి ఫలితాలను ఇవ్వాలంటే కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించాలి. రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు: జుట్టుకు పోషణ: ఆయిల్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్స్ జుట్టు వేర్లను బలపరుస్తాయి. తల చర్మంలో లోతుగా చేరి పోషణ ఇస్తుంది. ఉదాహరణకు, కొబ్బరి నూనె, ఆముదం నూనె వంటి వాటిలో విటమిన్ ఇ, లౌరిక్ యాసిడ్ వంటి పోషకాలు ఉండడం వల్ల జుట్టు కుదుళ్ళు బలపడతాయి. " బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..?" జుట్టు పెరుగుదల: తల చర్మానికి తగిన ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, ఇది జుట్టు కుదుళ్ళను ఉత్తేజపరచి జుట్టు పెరుగుదలను సులభతరం చేస్తుంది. చుండ్రు సమస్యల నివారణ: నీలగిరి, టీ ట్రీ ఆయిల్‌లలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రు, తల చర్మ సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రంతా ఈ ఆయిల్ తల చర్మంలో ఉండడం వల్ల ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయి. జుట్టు తేమను నిలుపుకోవడం: రాత్రిపూట ఆయిల్ రాస్తే జుట్టులో తేమ నిలుపుకుంటుంది. పొడిగా ఉన్న చర్మం ఉన్నవారు ఈ పద్ధతిని పాటించడం వల్ల తల చర్మం పొడిబారకుండా ఉంటుంది. "జుట్టు రాలుతుందని చింతించవద్దు.. ఈ సింపుల్ ట్రిక్స్‌తో నివారించుకోండి." జుట్టుకు రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే సమస్యలు: అతి తేలికపాటి తల చర్మం: కొంతమందికి చర్మం ఎక్కువ సెన్సిటివ్‌గా ఉండడం వల్ల రాత్రంతా ఆయిల్ పెట్టుకుని ఉండటం వల్ల పొల్లు, మొటిమలు వస్తాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ రాయడం అంత మంచిది



కాదు. జుట్టు రేచేతనంతో సమస్య: కొంతమంది వ్యక్తులు నిద్రలో తరచూ పక్కన తిరుగుతారు. ఇది ఉండే తల చర్మం లేదా బెడ్డు మీద జుట్టు రేచేయడం జరిగి, తల చర్మానికి ఇబ్బంది కలిగించే అవకాశముంది. తల చర్మం తక్కువ శుభ్రంగా ఉండడం: కొన్ని రకాల తల చర్మం సాధారణంగా తేమ ఎక్కువగా ఉంచుతుంది. దీనికి ఆయిల్ రాస్తే పొటాషియం, పొల్లు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. "జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే ఆయుర్వేద మూలికలు ఇవే!.. ఇంట్లోనే ఇలా ట్రై చేయండి" ఆయిల్ రాయడంలో పాటించాల్సిన జాగ్రత్తలు: తగిన నూనెను ఎంపిక చేసుకోండి: మీ తల చర్మం రకం, జుట్టు అవసరాలు చూసుకుని ఆయిల్ ఎంచుకోవడం మంచిది. కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె వంటి నూనెలు ఎక్కువ మందికి ఉపయోగపడతాయి. పరిమిత మోతాదులో రాయడం: ఎక్కువ మోతాదులో కాకుండా తగిన పరిమాణంలో మాత్రమే ఆయిల్ రాయడం మంచిది. ఎక్కువ ఆయిల్ రాస్తే తల చర్మం, జుట్టు బరువుగా అనిపిస్తుంది. అదే రోజున కడగడం: రాత్రి ఆయిల్ రాసుకున్న తర్వాత మరుసటి రోజు తేలికగా ఒక స్నానం చేసి, ఆరిపోవటానికి వీలుగా శుభ్రం చేసుకోవాలి. మరుసటి రోజున స్నానం చేయకపోతే తల చర్మంలో మురికి పేరుకునే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం, మంచి తల చర్మం కలిగినవారికి, జుట్టు పొడిగా ఉండే వారికి మంచి పరిష్కారంగా ఉంటుంది. అయితే, ప్రతి ఒక్కరికి రాత్రిపూట ఆయిల్ రాయడం అనేది అనువైనది కాదని గుర్తుంచుకోవాలి




# గోపీచంద్ కోసం మరో ఇద్దరు క్యూలోనా!



టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని బాలీవుడ్ డెబ్యూ 'జాట్' తో భారీ విజయం అందుకున్నాడు. గోపీ అనుకున్న కమర్శియల్ పార్ములా అక్కడా వర్కౌట్ అయింది. ఇప్పటికే సినిమా బాక్సాఫీస్ వద్ద వసూళ్లతో దూసుకుపోతుంది. ఏప్రిల్ 10న రిలీజ్ అయిన సినిమాకు మంచి ఓపెనింగ్స్ దక్కాయి. పోటీగా మరో హిందీ చిత్రం కూడా లేకపోవడంతో జాట్ కి ఈ వారం కూడా బాగానే కలిసొస్తుంది. సన్నిడియోల్ యాక్షన్ సన్ని వేశాలకు నార్త్ ఆడియన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు.ఇడ్లీ ఫైట్ ఇప్పుడు మార్కెట్ లో ఊపేస్తుంది. ఇంటర్నెట్ లో లీక్ అయిన ఆ ఫైట్ సన్నివేశం యాక్షన్ ప్రియుల్ని అలరిస్తుంది. దీంతో తెలుగు రిలీజ్ కోసం ఆడియన్స్ యాక్షన్ ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అంతే కాదు బాలీవుడ్ హీరోలకు ఈ ఫైట్ బాగా కనెక్ట్ అయింది. దీంతో గోపీచంద్ కోసం అప్పుడే ఇద్దరు యాక్షన్ స్టార్లు క్యూలో ఉన్నారంటూ ప్రచారం మొదలైంది. అజయ్ దేవగణ్, టైగర్ ష్రాఫ్ ఇలాంటి యాక్షన్ స్టోరీలో నటించాలని ఉందనే ఆసక్తి వ్యక్తం చేస్తున్నారుట. 'జాట్' లో యాక్షన్ సన్నివేశాలు బాలీవుడ్ లో యాక్షన్ మేకింగ్ కి డిఫరెంట్ గా ఉండటంతో ఈ నయా స్టార్లు ఇద్దరు ఇంట్రెస్ట్ గా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది టాలీవుడ్ మాస్ యాక్షన్ కావడం అక్కడ ఆడియన్స్ సహా హీరోలకు కొత్త అనుభూతి కలుగుతుంది. అందుకే ఈ నయా స్టార్లు ఆసక్తిగా ఉన్నట్లు కనిపిస్తుంది. అజయ్ దేవగణ్, టైగర్ ష్రాఫ్ ఇద్దరు భారీ యాక్షన్ స్టార్లే. యాక్షన్ లో వాళ్లకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. మరి ఇద్దరు కాన్ఫిడెంట్ గా ముందుకొస్తే గోపీచంద్ కి ఎలాంటి అభ్యంతరం ఉండదు. టాలీవుడ్ లో స్టార్ హీరోలంతా బిజీగా ఉన్న నేపథ్యంలో అతడికి హీరోలు అవసరం ఉంది. అజయ్...టైగర్ లాంటి టాప్ స్టార్లు ముందుకొస్తే అతడెందుకు కాదంటాడు.

# అనిరుద్ కి పోటీగా మరో సంచలనం!

'కొలవరెడీ' పాటతో అనిరుద్ సౌత్ లో ఓ సంచలనంగా మారాడు. అటుపై అనిరుద్ సంగీతం అందించిన సినిమాలు వరుసగా విజయం సాధించడంతో పాటు రిలీజ్ కు ముందే ఆ సినిమాలు మ్యూజికల్ గా సంచలనం అవ్వడంతో అతడి పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోయింది. అటుపై 'విక్రమ్', 'జైలర్' విజయం తర్వాత పాన్ ఇండియాలో పెను సంచలనం అయ్యాడు. ఆ సినిమాలు పాటలు...బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ఇండియా అంతా అతడి వైపు చూసింది. ఎవరీ యువ సంచలనం అంటూ అంతటా చర్చనీయాంశమయ్యాడు. 'దేవర'తోనూ మ్యూజికల్ గా మంచి సక్సెస్ అందుకున్నాడు. దీంతో తెలుగు సినిమా అవకాశాలు కూడా పెరిగాయి. అయితే అనిరుద్ కి పోటీగా ఇప్పుడో యువ సంచలనం రెడీ అయ్యాడు. అతడే జీ.వి ప్రకాష్. 'అమరన్', 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలతో జీవి పేరు సౌత్ లో మారుమ్రోగిపోతుంది. 'అమరన్' బ్లాక్ బస్టర్ అవ్వడంతోనే జీవి పేరు బాగా వెలుగులోకి వచ్చేసింది.అందులో క్లాసిక్ సాంగ్స్ తో పాటు..అద్భుతమైన ఆర్ ఆర్ ని అందించి అటెన్షన్ డ్రా చేసాడు. ఇక రీసెంట్ రిలీజ్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో ఆర్ ఆర్ లో అనిరుద్ కి సరైన రీప్లేస్ మెంట్ అవుతాడనే అంశం చర్చకొచ్చింది. గ్యాంగ్ స్టర్ స్టోరీలకు ఆర్ ఆర్ కొట్టాలంటే అనిరుద్ పేరే ఇప్పటి వరకూ వినిపించేది. కానీ 'గుడ్ బ్యాడ్ అగ్లీ 'తర్వాత అనిరుద్ లేకపోయినా జీవి వాయించేస్తాడు? అన్న ధీమా మేకర్స్ లో




కనిపిస్తుంది. ఈ సినిమాకి అంతటి చక్కటీ బీజీఎమ్ అందించాడు జీవీ. దీంతో ఇకపై జీవి-అనిరుద్ మధ్య బిగ్ ఫోటో తప్పదనే అంశం చర్చకొస్తుంది. జీవి ఇమేజ్ ఇప్పుడు రెట్టింటపు అవుతుంది. తెలుగులోనూ అవకాశాలు అందుకుంటున్నాడు. ప్రస్తుతం జీవి కోలీవుడ్ లో చాలా సినిమాలతో బిజీగా ఉన్నాడు. నటుడిగా కొనసా గుతూనే సంగీత దర్శకుడిగా కెరీర్ ని ముందుకు తీసుకెళ్తున్నాడు.

# పూరి సర్.. ఇద్దరు హీరోయిన్స్ సెంటిమెంట్!



దాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో డిజాస్టర్లను చవి చూశారు. ప్రస్తుతం పూరితో సినిమా అంటే స్టార్ హీరోలు అవసరమా అనుకుంటున్నారు. డబుల్ ఇస్మార్ట్ తర్వాత పలువురు హీరోలతో టచ్‌లోకి వెళ్లేందుకు పూరి ప్రయత్నించారని, కానీ చాలా మంది హీరోలు ఆయనకు మొహం చాటారు అని గుసగుసలు వినిపించాయి. ఎట్టకేలకు విజయ్ సేతుపతితో సినిమాను పూరి కన్ఫర్మ్ చేశాడు. విభిన్న చిత్రాలు చేస్తూ ఆకట్టుకుంటున్న విజయ్ సేతుపతి ఈ సినిమాను ఒప్పుకున్నాడంటే కచ్చితంగా కథలో విషయం ఉండే ఉంటుంది. పూరి జగన్నాధ్ మార్క్ మాస్ ఎలిమెంట్స్‌తో పాటు, విజయ్ సేతుపతి మార్క్ వైవిధ్యం ఉంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. పూరి జగన్నాధ్ చివరగా 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో హిట్ దక్కించుకున్నారు. రామ్ హీరోగా నటించిన ఆ సినిమాలో నిధి అగర్వాల్, నభా నటేష్‌లు హీరోయిన్స్‌గా నటించారు. ఇద్దరు హీరోయిన్స్ నటించిన ఆ విజయాన్ని సొంతం చేసుకోవడంతో ప్రస్తుతం విజయ్ సేతుపతి సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటిస్తున్న కారణంగా సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని పూరి అభిమానులు మాట్లాడుకుంటున్నారు. కథానుసారంగా ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటించబోతున్నారట. ఇప్పటికే టబు ను ముఖ్య పాత్ర కోసం ఎంపిక చేశారు. విజయ్ సేతుపతికి జోడీగా టబు నటించబోతుందనే వార్తలు వచ్చాయి. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం విజయ్ సేతుపతికి జోడీగా టబు కనిపించబోవడం లేదు. సినిమాలో ముఖ్య పాత్రను టబు పోషిస్తూ ఉండగా విజయ్ సేతుపతికి జోడీగా రాధిక ఆప్టే నటించబోతుంది. తెలుగులో రాధిక ఆప్టే పలు సినిమాల్లో నటించింది. ఈ మధ్య కాలంలో బాలీవుడ్ కే పరిమితం అయిన టబు సుదీర్ఘ కాలం తర్వాత తెలుగు సినిమాలో నటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయ్ సేతుపతికి జోడీగా రాధిక ఆప్టే దాదాపుగా కన్ఫర్మ్ అయిందనే వార్తలు వస్తున్నాయి. పూరి జగన్నాధ్ సినిమా అంటే హీరోయిన్స్‌కి మినిమం ప్రాముఖ్యగా ఉంటుంది. కనుక ఈ సినిమాలో కచ్చితంగా ఆమె పాత్రకు మంచి ప్రాముఖ్యత ఉంటుందనే నమ్మకంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. రాధిక ఆప్టే ఈ మధ్య కాలంలో సినిమాల కంటే వివాదాలతో ఎక్కువ వార్తల్లో నిలిచింది. ఈ సినిమాతో మరోసారి సౌత్‌లో రాధిక బిజీ అయ్యేనా చూడాలి. పూరి జగన్నాధ్‌కు ఈ సినిమా విజయం అత్యంత కీలకం. పూర్వ వైభవం దక్కించుకోవాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్న పూరి జగన్నాధ్‌కు ఈ సినిమా హిట్ అయ్యేనా చూడాలి. ఇద్దరు హీరోయిన్స్‌తో ఒక విభిన్నమైన కాన్సెప్ట్‌తో ఈ సినిమాను ఆయన రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. సినిమా గురించి ఇప్పటి వరకు ఎన్నో పుకార్లు షికార్లు చేశాయి, కొత్తగా పుకార్లు పుట్టుకు వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. ఈ సినిమా విజయం సాధిస్తే టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలు మరోసారి పూరి జగన్నాధ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. టబు, రాధిక తెలుగు సినిమా ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇవ్వబోతున్న నేపథ్యంలో వారికి కూడా ఈ సినిమా విజయం కీలకం.

# రౌడీ కింగ్‌డమ్‌పై ఆ వార్తల్లో నిజమెంత!





: రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టలతో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఓ పక్క పర్సనల్ లైఫ్‌ని ఎంజాయ్ చేస్తూనే వరుసగా సినిమాలని లైన్‌లో పెట్టేస్తూ చకచక పూర్తి చేస్తున్నాడు. 'ఖుషి' తరువాత విజయ్ దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. గోపీచంద్ కోసం మరో ఇద్దరు క్యూలోనా! ఇటీవల విడుదల చేసిన ఈ మూవీ టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. విజయ్ దేవరకొండ మేకోవర్, అతని క్యారెక్టరైజేషన్ సరికొత్తగా ఉండటం, 'జెర్సీ' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తరువాత దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ సినిమా చేస్తుండటం, విజయ్‌తో కలిసి తొలిసారి వర్క్ చేస్తుడటంతో ఈ ప్రాజెక్ట్ హిట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంక తదితర ప్రదేశాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం జరుగుతున్నాయి. మే 30న పాన్ ఇండియా మూవీగా వైరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అయితే తాజాగా ఈ రిలీజ్ డేట్‌పై ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతూ రౌడీ ఫ్యాన్స్‌ని కలవరపెడుతోంది. ముందుగా ప్రకటించిన డేట్‌న ఈ మూవీ రిలీజ్ అయ్యే అవకాశం లేదని, ఆ డేట్ మారే అవకాశం ఉందని తాజాగా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో చాలా కాలంగా రౌడీ సినిమా కోసం ఎదురు చూస్తున్న రౌడీ ఫ్యాన్స్ తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారట.



# ఆడిషన్ లో అది దొరకడమే గొప్ప!

నటీనటులను ఎవరైనా సరే ఓ సినిమాలోకి తీసుకోవాలంటే వారిని ఆడిషన్ చేయడం కామన్. డైరెక్టర్ రాసుకున్న పాత్రలో సదరు నటీనటులు ఎలా పెర్ఫార్మ్ చేస్తున్నారు? ఆ పాత్ర ఎవరికి అప్పచెప్తే బాగా చేయగలరు అనే విషయాలు ఆడిషన్ చేస్తేనే తెలుస్తోంది. హీరోలు, హీరోయిన్లు, కీలక నటీనటులకు కూడా చాలా సందర్భాల్లో ఆడిషన్ ఉంటుంది. ఎంతోమంది డైరెక్టర్లు ఇప్పటికీ ఆ విధానాన్నే ఫాలో అవుతూ ఉంటారు. స్టార్ హీరోలకు సైతం కొన్నిసార్లు ఆడిషన్స్ తప్పవు. ఆడిషన్ చేయడం వల్ల సదరు యాక్టర్ మీద ముందే డైరెక్టర్ కు ఓ క్లారిటీ వచ్చేస్తుంది. అయితే ఆడిషన్స్ ఇవ్వడమంటే మాటలు కాదు. అక్కడ ఎంతోమంది ఉంటారు. దానికి తోడు కొత్త వాళ్లైతే అక్కడ చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆడిషన్ కు వెళ్లిన కొత్తవారికి అక్కడ కనీస సౌకర్యాలు కూడా ఉండవు. కూర్చోడానికి ఏమీ ఉండదు, తాగడానికి నీళ్లుండవు, ఇలా చాలానే ఇబ్బందులుంటాయి. ఇదిలా ఉంటే సంగీత్ శోభన్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆడిషన్స్ లో ఉండే ఇబ్బందుల్ని చెప్పాడు. తాను మ్యాడ్ సినిమాలో నటించినప్పుడు బాగా చేశావన్నారని, కానీ మ్యాడ్ స్క్వేర్ సినిమా తర్వాత తనని సడెన్ గా నెపో కిడ్ అంటున్నారని చెప్పాడు. సడెన్ గా తాను నెపో కిడ్ ఎలా అయ్యానో అర్థం కావడం లేదని, నెపో కిడ్ అయినంత మాత్రాన తానేం ఈజీగా ఇండస్ట్రీలోకి రాలేదని, తాను కూడా అందరిలానే ఆడిషన్స్ ఇచ్చానని, కాకపోతే తన తండ్రి నిర్మాత అవడం వల్ల ఆయన పేరు చెప్తే కుర్చీ వేసి, వాటర్ ఇచ్చేవారని, ఆడిషన్ లో అది దొరకడమే చాలా అదృష్టమని.. ఆడిషన్స్ అలానే జరుగుతాయని సంగీత్ శోభన్ చెప్పుకొచ్చాడు. అలా అని ఎప్పుడూ తన తండ్రి పేరుని వాడుకోలేదని, తండ్రి పేరు వాడుకున్నా చివరికి టాలెంట్ ఉంటేనే కదా అనుకుని ఎప్పుడూ ఆయన పేరుని ఉపయోగించుకోలేదని చెప్పాడు సంగీత్. తన తండ్రి నుంచి సినిమా వచ్చింది ఎప్పుడో 2006లో. కానీ ఇప్పుడు తాను హీరో గా మారితే నెపోటిజం ఎలా అవుతుందో తనకు అర్థం కావడం లేదని, ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు తన అన్నయ్య సంతోష్ శోభన్ కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాడని, అన్నతో పోలిస్తే తన కష్టం కాస్త తక్కువేనని సంగీత్ తెలిపాడు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**